www.aakshitha.com
People's voice
ఆక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
epaper.aakshitha.com
గురువారం 20, మార్చి 2025
సంపుటి : 15
సంచిక : 150
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం


BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

# పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం

- ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్
- అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టితో కేటాయింపులు
- బడ్జెట్ మొత్తంగా రూ.3,04,965 కోట్లు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మహలక్ష్మీ పథకం కింద రూ.5,005 కోట్లు
- మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు
- మద్యం ఆదాయంతోనే చక్కబెట్టే యత్నాలు
- రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే....అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళల కు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు.

వార్త 2లో





# రాహుల్ గాంధీ కోసం ఓ సభ పెట్టండి..

- మందకృష్ణతో నాకేం విభేదం లేదు..
- ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం
- సిఎం రేవంత్‌ను సన్మానించిన మాదిగ సంఘాలు
- సుప్రీం తీర్పును తొలిసారిగా అమలు చేసిందే తెలంగాణ
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

4లో







## కాంగ్రెస్ అసమర్థతతో రైతులకు ఇబ్బందులు

రేవంత్ కళ్లు తెరిపించేందుకు ఎండిపోయిన వరితో వచ్చాం

మాజీమంత్రి కేటీఆర్

వార్త 2లో

## హైడ్రా పేరుతో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### కమిషనర్ ఏవీ రంగనాథ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైడ్రా పేరిట ఎవరైనా లావాదేవీలు చేసినా, అవకత వకలకు పాల్పడినా కఠిన చర్యలుంటాయని కమి షనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. ఆధారాలుంటే తన దృష్టికి తీసుకురావాలని, నిరూపణ అయిన పక్షంలో హైడ్రా ఉద్యోగులైతే సస్పెండ్ చేయ డంతోపాటు కఠిన చర్యలుంటాయన్నారు. ఏసీబీ, విజిలెన్స్, స్థానిక పోలీస్ స్టేషన్ల లోనూ ఫిర్యాదు చేయ వచ్చన్నారు. నోటీ సులు ఇచ్చి హైడ్రా లావాదేవీలు చేస్తుందన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపణలపై మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో రంగనాథ్ స్పష్టతనిచ్చారు. హైడ్రా పేరు చెప్పి వసూళ్లకు పాల్పడే ఎవరినీ వదలబోమని, అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని రంగనాథ్ హెచ్చరించారు.



## బడ్జెట్‌లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శలు



వార్త 4లో



వార్త 2లో

## పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ జనం



## బడ్జెట్ పేరుతో దారుణ మోసం

వార్త 2లో

పొంతన లేని కేటాయింపులతో గారడీ
6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం
కేంద్రమంత్రి బండిసంజయ్ విమర్శలు

## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

2వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం

తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం

సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ

వార్త 4లో



# కాంగ్రెస్ అసమర్థతతో రైతులకు ఇబ్బందులు

### రేవంత్ కళ్లు తెరిపించేందుకు ఎండిపోయిన వరితో వచ్చాం

### మాజీమంత్రి కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలనతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. రుణమాఫీ కాక, రైతుబంధు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. గోదావరి, కృష్ణ నదిలో నీళ్ళు సక్రమంగా వాడుకోలేక పంటలు ఎండబెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం, రేవంత్ రెడ్డి కళ్ళు తెరిపించేందుకు ఎండిపోయిన వరితో నిరసన తెలుపుతున్నామన్నారు. సకాలంలో వర్షాలు పడ్డాయని.. కానీ ప్రాజెక్టుల్లో నీళ్లు నింపలేదని విమర్శించారు. మేడిగడ్డ ఎండబెట్టి సిగ్గులేకుండా ఇసుక అమ్మకాలు చేస్తోందని ఫైర్ అయ్యారు. 36 శాతం కృష్ణ జాలలు వాడుకోంది గత బీఆర్ఎస్ ప్రభుత్వం అని చెప్పుకొచ్చారు. కిందకి నీళ్లు వదిలి చంద్రబాబు మీద ప్రేమతో ఇక్కడ పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. వరి చెళ్ళలో మేకలు గొర్రెలు మేస్తున్నాయన్నారు. దేవాదుల పంపులు ఆరు కోట్లు ఇస్తే నీళ్ళు వదిలే అవకాశం ఉండేదన్నారు. కానీ అందులో కమిషన్ రాదు కాబట్టి అవి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతోందని వ్యాఖ్యలు చేశారు. కాలం తెచ్చిన కరువు కాదు ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ విమర్శలు గుప్పించారు. ఎక్కడెక్కడ లక్షల పంటలు ఎండిపోయాయో ఆ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చెరువులు నింపలేని తెలివి తక్కువతనం, పాడైన బ్యారేజ్ రిపేర్ చేయకుండా తెలివి తక్కువతనంతో ప్రభుత్వం సిగ్గులేని చర్యలకు పాల్పడుతోందన్నారు. పంటలు ఎండిపోయిన ప్రాంతాల్లో తాము పర్యటిస్తామన్నారు. ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# బడ్జెట్ పేరుతో దారుణ మోసం

### పొంతన లేని కేటాయింపులతో గారడీ

### .6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం

### కేంద్రమంత్రి బండిసంజయ్ విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు- స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్ధమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అదికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు- తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు- బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం... అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు- ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ- ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నెలనెలా రూ.4 వేల నిరుద్యోగ భ్రుతి ఇచ్చే అంశంపై బడ్జెట్ లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు-. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదు. వృద్దుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసింది. నేటి బడ్జెట్ కేటాయింపులను చూస్తుంటే...కాంగ్రెస్ తిరోగమమన పాలనకు నిలువుటద్దం ఈ బడ్జెట్ అని తేలిపోయింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 420కిపైగా హామీల్లో 10 శాతం కూడా అమలయ్యే అవకాశం కన్పించడం లేదన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు- కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయింది. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా....ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్ లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు. గత ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రుల్లో మందులిచ్చే పరిస్థితి లేదు. నేతన్నలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ లో కోత విధించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం ఏర్పాటు- ఊసు లేదు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం స్విగ్గీ, జొమాటో, అమెజాన్ వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ వర్కర్స్ కు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని నిర్ణయిస్తే.... తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు- చేసి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకపోవడం సిగ్గు చేటు-. ఇక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది. ఉద్యోగుల డీఏలు, పెండింగ్ సమ్యలు, పీఆర్సీ ప్రస్తావనే లేదన్నారు. కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ... బడ్జెట్ లో కనీసం ఆ ప్రస్తావన కూడా తీసుకురాకపోవడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో వైద్య, విద్యా రంగాల దుస్థితి దారుణంగా ఉంది. సర్కారీ ఆసుపత్రుల్లో సూది, మందులు, కాటన్ కూడా లేక అల్లాడుతుంటే నిధులు పెంచకుండా పేద రోగులను గాలికొదిలేసింది. ఎన్నికల్లో విద్యకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ నేతలు బడ్జెట్ కేటాయింపులను చూస్తే పొంతనే లేదు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారు. రైతు సంక్షేమ రాజ్యంగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నేతలు... రైతు రాబందు రాజ్యంగా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం దుర్మార్గం. 20 లక్షల మందికి పైగా రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదు. అయినప్పటికీ బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకుండా రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది రైతు కుటు-ంబాలను దారుణంగా వంచించింది. కోటి మంది రైతు కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం ఇస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం.... వాటికి కేటాయింపులు జరపకపోగా సిగ్గు లేకుండా అబద్దాలను వల్లించడం దారణం అన్నారు. ఆదాయ, వ్యయాలను చూస్తుంటే అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం తప్ప మరో మార్గం లేదన్నట్లు-గా కాంగ్రెస్ పాలన మారింది. కేసీఆర్ ప్రభుత్వం ఏటా రూ.67 వేల కోట్ల అప్పు చేస్తే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1.58లక్షల కోట్లు అప్పు తీసుకురావడాన్ని చూస్తుంటే..... అప్పులు చేయడంలో, ఆస్తుల అమ్మడంలో, దివాళా తీయడంలో, ప్రజలపై భారం మోపడంలో, అబద్దాలను ప్రచారం చేయడంలో, అవినీతి, దోపిడీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిపోయినట్లు- కన్పిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన బడ్టెట్ కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతోపాటు- కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నామని బండి సంజయ్ అన్నారు.

# పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం





### ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్

### అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టితో కేటాయింపులు

### బడ్జెట్ మొత్తంగా రూ.3,04,965 కోట్లు

### మూలధన వ్యయం రూ.36,504 కోట్లు

### రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు

### మహలక్ష్మి పథకం కింద రూ.5,005 కోట్లు

### మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు

### మద్యం ఆదాయంతోనే చక్కబెట్టే యత్నాలు

### రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే....అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యూచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం. తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు- కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు- ఉందన్నారు. ఇక, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ..డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహలక్ష్మి పథకం కింద బస్సులో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ.5,005 కోట్లు- ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు. ఇక, మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్నిగ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు- చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్ఆర్ ఫేజ్-2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్-2 ద్వారా హెచ్ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు- కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం- నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ-లో ఏఐ సిటీ-, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ-, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ-, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్‌సీడీఏ పర్యవేక్షిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులిలా ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖ- రూ.31,605 కోట్లు, వ్యవసాయశాఖ- రూ.24,439 కోట్లు, విద్యాశాఖ- రూ.23,108కోట్లు,మహిళా శిశు సంక్షేమశాకు రూ.2,862 కోట్లు,పశు సంవర్ధకశాఖ- రూ.1,674 కోట్లు,పౌరసరఫరాల శాఖ- రూ.5,734కోట్లు,కార్మికశాఖకు రూ.900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం 11,405 కోట్లు కేటాయించారు. ఇకపోతే చేనేత రంగానికి- రూ.371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ- రూ.3,591 కోట్లు, పరిశ్రమలశాఖ- రూ.3,527 కోట్లు, ఐటీ- రంగం- రూ.774 కోట్లు, విద్యుత్ రంగం- రూ.21,221 కోట్లు, వైద్య రంగం- రూ.12,393 కోట్లు,పురపాలక రంగం- రూ.17,677 కోట్లు,నీటి పారుదలశాఖ- రూ.23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ- రూ.5,907 కోట్లు,పర్యాటక రంగం- రూ.775 కోట్లు,క్రీడలు- రూ.465 కోట్లు,అటవీ, పర్యావరణం- రూ.1,023 కోట్లు, దేవాదాయశాఖ- రూ.190 కోట్లు కేటాయించారు. ఆరు గ్యారంటీలకు- రూ.56,084 కోట్లు, రైతు భరోసా- రూ.18వేల కోట్లు,చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు,గృహజ్యోతి- రూ.2,080 కోట్లు,సన్నాలకు బోనస్ రూ.1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ- రూ.1,143 కోట్లు,గ్యాస్ సిలిండర్ రాయితీ- రూ.723 కోట్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా- రూ.600 కోట్లు,రాజీవ్ యువ వికాసం- రూ.6వేలకోట్లు,ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారు.













# రాజీవ్ వికాస్ పథకం అర్హులైన నిరుద్యోగులందరికి వర్తిస్తుంది

-సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

-యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 1100 కోట్ల రూపాయల కేటాయించడం అభినందనీయం

-తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాజీవ్ వికాస్ పథకం అర్హులైన నిరుద్యోగులందరికి వర్తిస్తుందని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ అన్నారు.నిన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ బీజేపీ నియంతృత్వ పోకడలకి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ ఇంచార్జి కృష్ణా అల్లవారు ఆదేశాల మేరకు మార్చ్ 25 వ తేదీన ఢిల్లీలో సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అధ్వర్యంలో యువజన కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు జిల్లా మరియు అసెంబ్లీ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగుల కొరకు చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హులైన వారందరికి ఈ పథకం వర్తిస్తుందని అన్నారు.ఐదు లక్షల మందిరి నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గానికి 5 వేల మందికి 6 వేల కోట్లు ఈనెల15 నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఒక్కటే రోజున 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు 11,000 కోట్ల రూపాయలు కేటాయించడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మమైన దన్నారు.రెసిడెన్షియల్ పాఠశాలలలో చదివే విద్యార్థులు భవిష్యత్తులో ప్రపంచాన్ని శాసించే సంస్థల్లో పని చేసే విధంగా ఎదుగుతారన్నారు.నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గకి మంత్రులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు వేజెల్ల సాయి ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బెజ్జం గంగాధర్ ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి కష్టలా క్రాంతి యువజన కాంగ్రెస్ ఖమ్మం పట్టణ అధ్యక్షుడు చిలకపెల్లి కిరణ్ యువజన కాంగ్రెస్ వైరా నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఇజ్జ గాని సత్యం పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇబ్రహీం పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రమేష్ కూసుమంచి మండల అధ్యక్షుడు వినయ్ ముదిగొండ మండల అధ్యక్షుడు నాగరాజు కొంజర్ల మండల యువత అధ్యక్షుడు వడ్డబోయిన ముత్తారం మద్ది రాజారెడ్డి సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ అకెలా గారడీ తప్ప తెలంగాణ ప్రజలకు ఒరేగేదేమి లేదు

### బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



బడ్జెట్ అకెలా గారడీ తప్ప తెలంగాణ ప్రజలకు ఒరేగేదేమి లేదని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్ విమర్శించారు. నిన్న ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం విద్యార్థులను నిరుద్యోగులను రైతులను మహిళలను వృద్ధులను వికలాంగులను వితంతువుల ఉద్యోగుల ఓట్లే పరామవధిగా భావించి అమలు కానీ 6 గ్యారెంటీలు 420 హామీలను ప్రకటించి ఎన్నికలకు వెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సంక్షేమ పథకాలను అమలు చెయకుండా నిమ్మకు నిరీత్తినట్లు ఉండటం చాలా దూర్మార్గమైన చర్య అని విద్యా ఉపాధి రంగాలకు తీవ్ర అన్యాయం చేశారని ఉద్యోగ కల్పనా నిరుద్యోగ భృతి అంశాలపై ఎలాంటి హామీ ఇవ్వలేదని ఆరోపించారు.

## చిన్నారులకు అండగా ఉంటాం

దుబ్బాక, అక్షిత ప్రతినిధి:

తల్లి తండ్రుల అకాల మరణంతో అనాధలుగా మారిన తొగుట మండలం, ఎల్లారెడ్డి పేటకు చెందిన కెమ్మసారం నాగరాజు, భాగ్యల పిల్లలకు అండగా నిలుస్తామని సొసైటీ చైర్మన్ కే హరికృష్ణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి లు భరోసా ఇచ్చారు.. ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆదివారం భార్య, భర్తలు పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే..భార్యభర్తల అకాల మరణంతో నలుగురు పిల్లలు మీనాక్షి (9), మహేష్ (7), లక్కీ (5), శ్రవణ్ (4)లు ఆనాధలయ్యారు.. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం చిన్నారులను పరామర్శించారు.. వారికి తమవంతుగా కే హరికృష్ణా రెడ్డి రూ. 10000, జీడిపల్లి రాంరెడ్డి రూ. 5000, మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ లు వేల్పుల స్వామి, పాగాల కొండల్ రెడ్డి లు తలా రూ. 5000, సిద్దిపేట కు చెందిన వి ఎల్ ఆర్ కన్ స్ట్రక్షన్ వారు రూ. 3000 అందించారు.. కరువు కాటకాలు ఏర్పడటంతో ప్రజలకు ఉపాధి కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయని, తెలంగాణ లో మళ్లీ ఆత్మహత్య లు, ఆకలి చావులు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం



చేశారు..ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం భూమి లేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సహాయం అందించాలని కోరారు.. బి ఆర్ ఎస్ హయాంలోనే కేమ్మసారం నాగరాజు కు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వడం జరిగిందన్నారు.. దంపతుల ఆత్మహత్య, చిన్నారులు ఆగమైన విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, వారికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.. తదితరులు ఉన్నారు..

## రాయచోటి మత ఘర్షణ ఘటన పై స్పందించిన ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీస్ కమిషన్

-11 రోజుల్లోగా పూర్తి రిపోర్ట్ ఇవ్వాలని డీజీపీ డిఐజీ కలెక్టర్ ఎస్పీ తదితరులకు అడ్వకేట్ సాదిక్ షేక్ సమ్మాన్ ఎన్జీవో పిటిషన్ పై కాల్ ఫర్ నోటీసులు జారీ





**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాయలసీమ అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఈనెల 4 న ఒక సామాజిక వర్గానికి సంబంధించిన ఉత్సవ ఊరేగింపు లో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మైనారిటీ ప్రార్థన స్థలాల ముందు ప్రవర్తించారు అని ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఆ ఘర్షణ కి సంబంధించి రెండు ఎఫ్ఐఆర్ లు నమోదు కాగా మైనారిటీలు 500 వందల మంది కి పైగా ఇతర సామాజిక వర్గానికి చెందిన వారు 200 మంది అనుమానితులు గా చేర్చడం జరిగింది.ఉపవాస దీక్ష తో దాన ధర్మాలు చేసుకుంటూ ఎంతో ఆధ్యాత్మికత తో ఉండే రంజాన్ నెలలో భిన్నత్వం లో ఏకత్వం తో అన్న దమ్ముల వలె శాంతియుతంగా కలిసి జీవించే రాయచోటి లో ఎప్పుడూ లేని విధంగా మత ఘర్షణ చోటు చేసుకోవడం పై చాలా పెద్ద కుట్ర దాగి ఉంది. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ విహెచ్పి పాత్ర పై ఎఫ్ ఐ ఆర్ లో ప్రస్తావన రావడం తో లోతైన విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని అడ్వకేట్ సాదిక్ షేక్ ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీస్ కమిషన్ ను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీస్ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ అడ్వకేట్ సాదిక్ షేక్ అభ్యర్థన పై స్పందిస్తూ ఘటన పై సమగ్ర రిపోర్ట్ కమిషన్ కు పొందుపరచాలని ఆంధ్ర రాష్ట్ర డీజీపీ రాయలసీమ రెంజ్ ఐజీ అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఎస్పీ తదితర అధికారులకు కాల్ ఫర్ నోటీసులు జారి చేయడం జరిగింది.నోటీసుల్లో ముఖ్యంగా నిష్పక్షపాత విచారణ జరుపుతున్న తీరుని వివరిస్తూ మత సామరస్యానికి తీసుకుంటున్న చర్యలు తెలపాలని కమిషన్ కోరింది. రంజాన్ నెల లో ఉపవాస దీక్షలు ఉంటున్న మైనారిటీలను అనుమానితుల పేరుతో హింసించరాదని అక్రమ అరెస్టులు చేయరాదని చట్టపరమైన విచారణ పద్ధతులు అవలంబిస్తూ ఆర్ఎస్ఎస్ విహెచ్పి సంస్థల పేరు ఎఫ్ఐఆర్లో లో నమోదు అవడం పై వారి పాత్ర పై పూర్తి రిపోర్ట్ ఇవ్వాలని సూచించింది. మత సామరస్యానికి ఇరు వర్గాల మధ్య శాంతి నెలకొల్పడానికి తీసుకుంటున్న చర్యలు మరలా ఇటువంటి మత ఘర్షణ లు చోటు చేసుకోకుండా నివారణ చర్యలు కూడా వివరించాలని కమిషన్ కోరింది.ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీ కమిషన్ పై ముఖ్యంగా ఛైర్మన్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ పై పూర్తి నమ్మకం ఉందని సమస్య పరిష్కారం అవుతుందని మరలా ఎటువంటి మత ఘర్షణలు చోటు చేసుకోకుండా చూస్తుందని ప్రభుత్వం మరియు యంత్రాంగం పై అడ్వకేట్ సాదిక్ షేక్ ఆశా భావం వ్యక్తం చేశారు. మైనారిటీస్ కమిషన్ ఆఫీస్ సెక్రటరీ నిజాం ఉద్దీన్ గారికి కూడా సమ్మాన్ ఎన్జీవో తరపున సాదిక్ షేక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 10వ తరగతి పరీక్షలు పక్కడ్బందీగా నిర్వహించాలి..

### జిల్లా కలెక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలను అధికారులు సమన్వయంతో పక్కడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 పరీక్షలు నిర్వహిస్తారని, జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 49 పంది ముఖ్య పర్యవేక్షకులు 49 మంది శాఖ అధికారులు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు , నలుగురు కస్టోడియన్లు 461 మంది ఇన్విజిలేటర్లను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలన్నారు. వేసవి దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, నిరంతర విద్యుత్ కల్పించడంతోపాటు ఏ ఎన్ ఎం ,ఫస్ట్ ఎయిడ్, ఓ ఆర్ ఎస్ తో అందుబాటులో ఉండాలని, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన రూట్లలో ప్రశ్న, జవాబు పత్రాలు తరలింపు సమయంలో పోలీస్ అధికారులు తప్పనిసరిగా ఉండాలన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని అన్నారు. విద్యార్థులు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, డీఈఓ జ్ఞానేశ్వర్, జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ కే అరుణ, డీఎంహెచ్ఓ డాక్టర్, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ శాలువా కప్పి, కేక్ కట్ చేసి గణేష్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందు ముందు మరెన్నో వేడుకలు జరుపుకొని జీవితంలో, రాజకీయాల్లో పైకి రావాలని రవికుమార్ యాదవ్ ఆకాంక్షించారు. మంచి భవిష్యత్ ఉన్న నాయకులు గణేష్ ముదిరాజ్ అని, సేవా, సామజిక రంగాల్లో ఎప్పుడు ముందుంటారని ఆయన సేవలను కొనియాడారు. అంగరంగ వైభవంగా జరిపిన ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, కొంచె శివరాజ్ ముదిరాజ్, నర్సింగ్ రావు, నరేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

## గత బడ్జెట్ కి కొనసాగింపుగా ప్రస్తుత బడ్జెట్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3.04 లక్షల కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టిన బడ్జెట్ గత బడ్జెట్ కి కొనసాగింపుగానే కనపడుతుంది. ఆర్థిక మంత్రి అభివృద్ధి సంక్షేమం జోడు గుర్రాల లాంటివని చెప్పినా బడ్జెట్ లో సంక్షేమానికి పెద్ద పీట వేసినట్లుగా కనిపిస్తుంది. వివిధ సామాజిక వర్గాల సంక్షేమానికి 72 వేల కోట్ల రూపాయలు ఆరు గ్యారెంటీలకు 56 వేల కోట్ల రూపాయలు కేటాయించారు ఈ రెండు పద్దులకే బడ్జెట్ లో లక్ష 28 వేల కోట్ల రూపాయలను కేటాయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి 11,600 కోట్లు రాజీవ్ యువ వికాసం పథకానికి 6000 కోట్ల రూపాయల కేటాయింపులే బడ్జెట్ లో కొత్త కేటాయింపులు. విద్యారంగానికి అదనంగా 2000 కోట్ల రూపాయలను కేటాయించటం నిరాశపరిచింది మహిళలకు నెలకి 2500, వృద్ధాప్యపు పెన్షన్లను నాలుగువేల రూపాయలకు పెంపు ప్రస్తావన బడ్జెట్ లో లేకపోవటం శోచనీయమని డా,శేషు అన్నాడు.

## ఈనెల 21న ఉచిత మెగా వైద్య శిబిరము

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**



ఈనెల 21 సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రామలింగేశ్వర థియేటర్ రోడ్ లో గల పాత నవత ట్రాన్స్పోర్ట్ స్థలంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం చైర్పర్సన్, గండూరి ట్రస్ట్ నిర్వాహకులు గండూరి కృపాకర్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 45 వార్డులోని వాటర్ ప్లాంట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య మెగా శిబిరం హైదరాబాద్ కు చెందిన యశోద హాస్పిటల్, టివిక్స్ హాస్పిటల్, సూర్యాపేటకు చెందిన ఎస్వీఆర్ హాస్పిటల్, శ్రీహన్ హాస్పిటల్, శ్రీకంటి హాస్పిటల్, మనీ దంత వైద్యశాలల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎముకలు, చిన్నపిల్లల వైద్య విభాగం, స్త్రీల వైద్య విభాగం, సాధారణ వ్యాధులు, బిపి, షుగర్, ఈసీజీ,ఛాతీ, గ్యాస్ట్రో, లివర్, నరాల సంబంధిత, కిడ్నీ సంబంధిత వ్యాధులు చూడబడునని తెలిపారు. వీటితోపాటు చెవి, ముక్కు, గొంతు సమస్యలు, అన్ని కంటి సమస్యలు, అన్ని దంత సమస్యలు సైతం చూడబడుననీ తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరము నకు ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట, వాసవి క్లబ్స్, టైలర్స్ అసోసియేషన్, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. కావున సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## శాంతిభద్రతలపరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీస్ తో భాగస్వామ్యం కావాలి.

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని దీనికి పౌరులు భాగస్వామ్యం కావాలని మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ అన్నారు. ఈరోజు సూర్యాపేట జిల్లాని సందర్శించిన సందర్భంగా జిల్లా ఎస్పి నరసింహాతో కలిసి పోలీసు అధికారులకు ముఖ్యమైన సూచనలు సలహాలు ఇచ్చారు. పోలీసు సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, సమస్యలు సృష్టించే వారిపై నిగా ఉంచాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో అనుక్షణం పర్యటిస్తూ ప్రజలతో మమేకమై శాంతియుత సమాజంలో పౌరల ప్రజల పాత్ర పై, అసాంఘిక చర్యల నిరోధం, సామాజిక అంశాలపై ప్రజలను చైతన్య పరుస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈనాటి సమాజంలో ఆధిపత్యం కోసం దాడులు చేసుకోవడం అత్యంత బాధాకరమైన విషయమని, ఇది చట్టరీత్యా నేరం అన్నారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినమైన జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో, కాలనీలలో ప్రశాంత వాతావరణన్ని నెలకొల్పడం కోసం పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా సమస్యలు సృష్టిస్తే సహించేది లేదని అన్నారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ గ్రామాలు పట్టణాలు కాలనీలలో పర్యటిస్తూ సమస్యలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. పౌరులు ఎవరు కూడా చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు, సమస్యలు ఉంటే చట్టపరిధిలో పరిష్కరించుకోవాలని తెలిపినారు. పోలీసు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. సమాజంలో అల్లర్లు, అరాచకాలు సృష్టిస్తామంటే పోలీసులు చూస్తూ ఊరుకోరని అలాంటి వారిపై కఠినాతి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. సమస్యలు సృష్టించే వారిపై రౌడీషీటర్స్ పై ప్రత్యేకంగా ఉన్నదని తెలిపారు. పౌరులు అందరూ చట్టానికి లోబడి నడుచుకోవాలని ఐ జి అన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఎమెన్‌పై దాడి, గాజాలో తిరిగి మారణకాండ

## సంపాదకీయం...

**సామ్రాజ్యవాదులకు ప్రత్యేకించి ప్రపంచాన్ని తన చంకలో పెట్టుకోవాలని చూస్తున్న అమెరికన్లకు నిత్యం ఎక్కడో ఒక చోట ఉద్రిక్తతలు లేదా యుద్ధం ఉండాల్సిందే. అప్పుడే అక్కడి మిలిటరీ పరిశ్రమలు పని చేస్తాయి, బిలియన్ల కొద్దీ లాభాలు సంపాదించి పెడతాయి. ఒక వైపు ఉక్రెయిన్‌లో పోరు నివారిస్తా, పుతిన్‌తో మాట్లాడతా అంటున్న ట్రంప్ మరోవైపు మధ్య ప్రాచ్యంలోని ఎమెన్‌పై శనివారం నుంచి వైమానిక దాడులకు తెరతీశాడు. దీనికి కారణం ఏమిటి? ఎర్ర సముద్రంలో నౌకలపై జనవరి 19 తరువాత ఎమెన్ ఎలాంటి దాడులు జరపలేదు కదా ఇప్పుడెందుకు దానిపై యుద్ధానికి దిగారని ప్రశ్నిస్తే గతంలో వారు చేసిన దాడులతో మాకు ఎంతో నష్టం జరిగింది, ప్రాణాలకు ముప్పు తలెత్తిందని ట్రంప్ చెబుతున్నాడు. నిజానికి దుష్టాలోచనతోనే అమెరికా తెగించింది.**

గాజాలో కుదిరిన శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇజ్రాయిల్ మరోసారి అక్కడి పౌరులను హత్య చేసేందుకు పూనుకుంది. సోమవారం రాత్రి నుంచి ఆకస్మికంగా వైమానిక దాడులు జరిపి వందలాది మంది ప్రాణాలు తీసింది. ఎలాంటి ముందస్తు ప్రకటనలూ చేయలేదు. మానవతా పూర్వక సాయం చేస్తున్న ప్రాంతాలను కూడా వదలలేదు. ఇదే సమయంలో దానికి మద్దతుగా ఎమెన్‌పై అమెరికా దాడులు ప్రారంభించింది. ఈ రెండింటిని వేర్వేరుగా చూడలేము. ఉద్రిక్తతలను సడలించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అగ్రరాజ్యం అమెరికా మధ్య ప్రాచ్యంలో మరోసారి అగ్నికి ఆజ్యం పోసింది. శనివారం నుంచి ఎర్ర సముద్ర తీరంలోని ఎమెన్‌పై వైమానిక దాడులకు పూనుకుంది. రాజధాని సనా నగరంతో సహా 30 ప్రాంతాల మీద దాడులు జరుగుతున్నట్లు పెంటగన్ వర్గాలు పేర్కొన్నాయి. దానికి ప్రతిగా ఆ ప్రాంతంలో తిష్ట వేసిన అమెరికా విమాన వాహక యుద్ధ నౌక, ఇతర మిలిటరీ నౌకలపై హౌతీ సాయుధులు దాడులు చేస్తున్నారు. అమెరికా దాడులకు తక్షణ కారణంగా చెబుతున్న సాకును చూస్తే దుష్టాలోచన కడుపులో పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. గాజాపై ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండకు విరామంగా శాంతి ఒప్పందం కుదిరింది. దాన్ని అడుగడుగునా ఉల్లంఘిస్తున్న ఇజ్రాయిల్‌ను పల్లెత్తు మాట అనని ట్రంప్ ఎమెన్‌పై దాడులకు ఆదేశించాడు. పది రోజులుగా గాజాలోని పాలస్తీనియన్లకు బయటి నుంచి వస్తున్న సాయాన్ని అందనీయకుండా ఇజ్రాయిల్ అడ్డుకుంటున్నది. అలాగే కొనసాగితే తాము అటువైపు వెళ్లే నౌకలపై దాడులకు దిగుతామని హౌతీలు ప్రకటించారు తప్ప కొత్తగా ఎలాంటి దాడి చేయలేదు. ఈ ప్రకటనను సాకుగా తీసుకొని తమ నౌకలకు ముప్పు తలెత్తిందని, స్వేచ్ఛగా నౌకాయానం జరగాలంటూ దాడులు జరుపుతున్నట్లు అమెరికా ప్రకటించింది. ఈ దాడుల్లో కొంత మంది నేతలను చంపివేసినట్లు అధ్యక్ష భవనం ఒక ప్రకటన చేసింది. మొత్తం 53 మంది మరణించారు. గాజా ప్రాంతంపై దాడులకు తెగబడి 2023 అక్టోబరులో మారణకాండకు పాల్పడిన ఇజ్రాయిల్ చర్యలను ఖండిస్తూ అప్పటి నుంచి ఇటీవలి శాంతి ఒప్పందం వరకు 136 యుద్ధ, వాణిజ్య నౌకలు ప్రత్యేకించి ఇజ్రాయిల్ వైపు ప్రయాణించే వాటిమీద హౌతీలు దాడులు జరిపారు. క్షిపణులు, డ్రోన్లతో జరిపిన దాడుల్లో రెండు నౌకలు మునిగిపోగా నలుగురు నావికులు మరణించారు. శాంతి ఒప్పందం అమల్లోకి వచ్చిన జనవరి 19 నుంచి ఎలాంటి దాడులు లేవు. గాజాలోని పౌరులకు అందచేస్తున్న సాయాన్ని అడ్డుకుంటున్న ఇజ్రాయిల్ నౌకల మీద దాడులు చేస్తామని గత బుధవారం నాడు హౌతీలు ప్రకటించగా ఆ సాకుతో శనివారం నుంచి అమెరికా దాడులకు తెగబడింది. "హౌతీల దాడుల కారణంగా అమెరికా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు బిలియన్ల డాలర్ల నష్టం జరిగింది. అమాయకుల ప్రాణాలకు ముప్పు తలెత్తింది" అని ట్రంప్ సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టాడు. గాజాను మొత్తంగా సర్వనాశనం చేసి వేలాది మంది పౌరులను ఊచకోత కోసి ఇజ్రాయిల్ కలిగించిన బాధ, వేదనలు ట్రంప్‌కు కనిపించలేదు. ప్రస్తుతం ఎర్ర సముద్రంలో యుఎస్‌ఎస్ హారీ ట్రూమన్ విమాన వాహక నౌక, మూడు నౌకాదళ డెస్ట్రాయర్లు, ఒక క్రూయిజర్‌ను అమెరికా మోహరించింది. ఇవిగాక యుఎస్‌ఎస్ జార్జియా అనే క్రూయిజ్ క్షిపణి జలాంతర్గామి కూడా ఆ ప్రాంతంలో సంచరిస్తున్నది. అమెరికా షిప్పింగ్, వైమానిక, నౌకాదళ ఆస్తుల రక్షణకు, స్వేచ్ఛగా నౌకా విహారం కోసం దాడులు చేసినట్లు ట్రంప్ చెప్పాడు. హౌతీల చర్యలకు పూర్తి బాధ్యత ఇరాన్‌దే అని ఆరోపించాడు. హౌతీల దాడులను ఇరాన్ చేసినట్లుగానే పరిగణిస్తామన్నాడు. నౌకలపై దాడులను ఆపేంతవరకు తమ దాడులు కొనసాగుతాయని చెప్పాడు. 2025 జనవరి 20న రెండవసారి పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మరొక దేశంపై ట్రంప్ జరిపిన తొలి దాడిగా చరిత్రలో నమోదైంది. 2015లో ఇరాన్‌తో కుదిరిన అణు ఒప్పందం నుంచి గతంలో ట్రంప్ నాయకత్వంలోని ప్రభుత్వం ఏకపక్షంగా ఉపసంహరించుకుంది. తాజాగా మరోసారి దాని గురించి చర్చించేందుకు ముందుకు రావాలని ఇరాన్‌కు లేఖ రాసినట్లు అమెరికా చెప్పింది. తాము సముఖంగానే ఉన్నామని అయితే ఒత్తిడి, బెదిరింపులతో చర్చలకు వచ్చేది లేదని, తమకు అందిన లేఖలో కొత్త విషయాలేమీ లేవని, దాని మీద తరువాత స్పందిస్తామని ఖమేనీ నాయకత్వం స్పష్టం చేసింది. ఒకవైపు సంప్రదింపుల ప్రకటనలు చేస్తూనే మరోవైపు రెచ్చగొట్టే విధంగా ట్రంప్ ఆచరణ ఉంది. తమతో ఒప్పందానికి రాకపోతే మరిన్ని ఆంక్షలు విధిస్తామని బెదిరించాడు. తమ విదేశాంగ విధానం ఎలా ఉండాలో ఆదేశించే అధికారం అమెరికాకు లేదని ఇరాన్ స్పష్టం చేసింది. తమపై దాడులకు దిగిన అమెరికా నౌకాదళంపై రెండుసార్లుగా పద్దెనిమిది క్షిపణులు, ఒక డ్రోన్‌తో దాడి చేసినట్లు ఎమెన్ హౌతీలు ప్రకటించారు. రెండు పక్షాలూ మిలిటరీ చర్యలను విరమించాలని ఐరాస కోరింది. అమెరికా దాడుల పర్యవసానాలను గల్ఫ్ దేశాలు పరిశీలిస్తున్నాయి, పరిమిత దాడులా లేక నిరవధికంగా సాగించేది స్పష్టం కాలేదు. తమ నౌకలపై దాడులను నిలిపివేసేంతవరకు తమ చర్యలు కొనసాగుతాయని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేత్ అన్నాడు. అమెరికా 47 వైమానిక దాడులు జరిపింది. ప్రపంచ నౌకా రవాణా ఎర్ర సముద్రం ద్వారా పన్నెండు శాతం జరుగుతోందని, అమెరికా దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని చర్చలు జరపాలని రష్యా కోరింది. చైనా కూడా అదే మాదిరి స్పందించింది. నాలుగో వంతు షియా, నాలుగింట మూడు వంతుల సున్నీ ముస్లిం తెగలతో కూడిన దేశం ఎమెన్. మిలిటరీ, నౌకా రవాణా రీత్యా కీలకమైన అరేబియా-ఎర్ర సముద్రాలను కలిపే ఏడెన్ గల్ఫ్‌లో ఉన్న ఆసియా దేశం. ఎదురుగా ఆఫ్రికాలోని జిబౌటీ ఉంది. సౌదీ అరేబియా, ఓమన్, ఎర్ర సముద్రం, అరేబియా సముద్రాలు సరిహద్దులుగా ఉన్నాయి. అరేబియా సముద్రంలో ప్రవేశించాలంటే ఎమెన్ దాటి రావాల్సిందే. ఈ కీలకమైన ప్రాంతాన్ని అదుపులోకి తెచ్చుకొనేందుకు అమెరికా దీర్ఘకాలంగా ప్రయత్నిస్తున్నది. పేరుకు ఎమెన్ దేశంగా ఉన్నప్పటికీ, మొత్తం ప్రాంతాన్ని పాలించే ప్రభుత్వం పేరుకు మాత్రమే ఉంది. మొత్తం ఆరు సాయుధ శక్తులు ఆయా ప్రాంతాలపై పట్టు కలిగి ఉన్నాయి. నిత్యం చర్చల్లో ఉండేది హౌతీలు. ఎందుకంటే రాజధాని సనాతో సహా కీలక ప్రాంతాలన్నీ వారి చేతిలో ఉన్నాయి. అమెరికా లేదా ఇజ్రాయిల్ చేసే దాడులన్నీ ఈ ప్రాంతం మీదనే. వీరికి ఇప్పుడు ఇరాన్ మద్దతు ఇస్తుండగా వ్యతిరేకించే శక్తులకు గతంలో సౌదీ అరేబియా సాయం చేసేది.




# బడ్జెట్‌లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చెప్పిన మాటలే చెప్పడం తప్ప.. అందులో ఎలాంటి నిజాలు లేవన్నారు. ప్రభుత్వం కట్టిన అప్పు 30 వేల కోట్ల రూపాయలు మాత్రమే.. కానీ, లక్ష 40,000 కోట్లు- అప్పు కట్టినమని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 4, 37,000 కోట్ల రూపాయల అప్పు ఉంది.. కానీ, ఏడు లక్షల కోట్ల అప్పు అని కేసీఆర్ ప్రభుత్వంపై నిందలు వేశారు.. బడ్జెట్ బుక్ లో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినవన్నీ అబద్ధాలని తేలింది అని కవిత మండిపడ్డారు. ఇక, బడ్జెట్ లో ఆత్మస్తుతి, పరనింద తప్ప ఏం లేదని మండలి విపక్ష నేత మధుసూదనాచారి తెలిపారు. శుష్క ప్రియాలు, శూన్య హస్తాలే కనిపించాయి.. ఎన్నో హామీలను ఇచ్చి.. అన్ని తుంగలో తొక్కి.. ఆశల మీద నీళు చల్లారు అని ఆరోపించారు. వైద్య, విద్య, మహిళ సంక్షేమంలో సరైన న్యాయం జరగలేదు.. రాష్ట్రాన్ని ఛిద్రం చేసి ఇబ్బందుల్లోకి నెట్టారు.. ఇది తిరోగమన బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. కాగా, గత పదేళ్లలో కావాల్సిన నిధులు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం.. అవగాహన రాహిత్యం వల్ల కాంగ్రెస్ చేతగాని తనం వల్ల ప్రజలు నష్టపోతున్నారు అని మండిపడ్డారు. ఎండిపోయిన లక్ష ఎకరాలకు నష్ట పరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

### 2వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం

### తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం

### సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించనుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కితో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటు-కు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టు-బడుల ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు-బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- సేవలు వినియోగించుకోవాలని సూచించారు. అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు.

# రాహుల్ గాంధీ కోసం ఓ సభ పెట్టండి..

### మందకృష్ణతో నాకేం విభేదం లేదు..

### ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

### సిఎం రేవంత్‌ను సన్మానించిన మాదిగ సంఘాలు

### సుప్రీం తీర్పును తొలిసారిగా అమలు చేసిందే తెలంగాణ

### సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ- ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు. మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు.. నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీం కోర్టులో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే నేనే మంచి అడ్వకేట్ నీ పెట్టీ- పంపిన.. మందకృష్ణతో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే... కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీగా చేశాం. బిల్లు అమల్లోకి వచ్చేంత వరకు నోటిఫికేషన్ ఇవ్వను అని చెప్పినా.. ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.. పదేళ్లు నాతో జాతి నడుస్తుంది.. పొలం కాడా మీకు.. మాకే కదా సంబంధం.. మార్చిపోతమా.. ఓయూ కి వీసీ ఇచ్చినా.. బాసర ఐఐఐటీకి వీసీగా మాదిగకు అవకాశం ఇచ్చాం.. ఉస్మానియా ప్రిన్సిపాల్ మాదిగ నీ వేశాం.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మన అమ్మాయే.. మా వాళ్ళను పక్కన పెట్టీ కూడా మీకు అవకాశం ఇచ్చిన.. మీకు అన్యాయం అయ్యింది అని.. అవకాశం ఇచ్చాం..ఇవాళ్టి తో ఐపోలేదు. నేను ఉన్నంత వరకు మీ వాడే కుర్చీలో ఉన్నాడు అనుకోండి.. నాకు పేరు తప్పా.. ఇంకేం ఆలోచన లేదు.. చిలక్కి చెప్పినట్టు- చెప్పినా.. చింత స్వామి నాకు కాలేజి నుండి తెలుసు.. ఆవేశం తగ్గించి..ఆలోచన పెంచుకోండి. బుడగ జంగాలు ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది.. కొంత ఆలస్యం అవ్వచ్చు..ఓపిక గా ఉండండి.. మీరు ఎవ్వరితో కొట్లాడకండి.. మీకేం కావాలో చేయాలో చేయడానికి మేము ఉన్నాం. ఇకపై వరుసగా నోటిఫికేషన్ లు.. పిల్లల్ని చదివించండి.. రాహుల్ గాంధీ కోసం ఓ సభ పెట్టండి.. మీరు ధర్మ యుద్ధం సభ పెట్టినప్పుడు నేను అండగా ఉన్న.. మీరు కూడా అండగా ఉండండి.. అభినందన కంటే గాంధీ కుటు-ంబానికి ఏం కావాలి అని ఉండదు' అని సీఎం రేవంత్ అన్నారు.







www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# చరిత్ర సృష్టించనున్న హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్!

**అక్షిత ప్రతినిధి :**



ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లను అరుదైన రికార్డ్ ఊరిస్తోంది. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే ఇప్పటి వరకు ఏ ఆటగాడు సాధించిన ఈ రికార్డ్ ఈ ఇద్దరిలో ఒకరి సొంతమవ్వనుంది. కెప్టెన్లుగా ఈ ఇద్దరిలో ఎవరు టైటిల్ గెలిస్తే వారికి ఈ అరుదైన రికార్డ్ దక్కుతుంది. ఐపీఎల్ 2022 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా టైటిల్ అందుకున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2023 సీజన్‌లోనూ గుజరాత్‌ను ఫైనల్ చేర్చిన హార్దిక్ పాండ్యా.. ఫైనల్లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించలేక తృటిలో టైటిల్ కోల్పోయాడు. ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు ట్రేడింగ్ విండో ద్వారా ముంబై ఇండియన్స్‌లోకి వచ్చిన అతను.. రోహిత్ శర్మ వారసుడిగా ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. కానీ ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయాడు. అతని సారథ్యంలో ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమై.. పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్‌తో తన ఐపీఎల్ ప్రయాణం కొనసాగించిన శ్రేయస్ అయ్యర్.. ఆ జట్టును ఫైనల్ చేర్చినా విజేతగా నిలబెట్టలేకపోయాడు. ఐపీఎల్ 2022 సీజన్ మెగా వేలంలో కేకేఆర్‌కు వెళ్లిన అతను ఆ జట్టు సారథిగా ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్‌ను అందుకున్నాడు. అయితే ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలంలోకి వచ్చిన అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అతనికే జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించింది. గత 18 సీజన్లలో పంజాబ్ కింగ్స్ 17వ కెప్టెన్‌గా అయ్యర్ గుర్తింపు పొందాడు. హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్‌లో ఎవరు టైటిల్ గెలిచినా.. ఐపీఎల్ చరిత్రలోనే రెండు ఫ్రాంచైజీల తరఫున టైటిల్ అందుకున్న తొలి కెప్టెన్‌గా నిలవనున్నారు. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఇప్పటి వరకు 9 మంది కెప్టెన్లు ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడారు. ఇందులో ఆరుగురు భారత ఆటగాళ్లు ఉండగా.. మరో మరో ముగ్గురు ఆస్ట్రేలియా ప్లేయర్లు ఉన్నారు. కానీ ఎవరూ కూడా రెండు జట్ల తరఫున టైటిల్ ముద్దాడలేదు. ఇందులో కేకేఆర్ మాత్రమే ఇద్దరు కెప్టెన్లతో టైటిల్ గెలిచింది. గౌతమ్ గంభీర్, శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో ఆ జట్టు టైటిల్ అందుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిస్తే ముంబై ఇండియన్స్, సీఎస్కే, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ ఈ జాబితాలో చేరనున్నాయి. ప్రస్తుతం రెండు జట్ల తరఫున ఫైనల్ ఆడిన తొలి కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ నిలిచాడు. అతను ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున 2020 సీజన్‌లో ఫైనల్ ఆడటంతో పాటు 2024లో కేకేఆర్‌కు టైటిల్ అందించాడు. ఇక టైటిల్ అందించిన కెప్టెన్‌ను వదిలేసిన ఫ్రాంచైజీగా కేకేఆర్.. జట్టు నుంచి తప్పుకున్న ఆటగాడిగా అయ్యర్ గుర్తింపు పొందారు.

# చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు మంజూరు!

**అక్షిత ప్రతినిధి :**

ముంబై టీమిండియా క్రికెటర్ యుజువేంద్ర చాహల్, ధనశ్రీ వర్మలు విడాకులు తీసుకోవడం కన్మామ్ అయింది. గత కొన్ని నెలలుగా వీరి విడాకులపై సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ క్రమంలో చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకుంటున్నారని తేలిపోయింది. ముంబై ఫ్యామిలీ కోర్టును వీరి విడాకుల అంశంపై తేల్చాలని బాంబే హైకోర్టు సూచించింది. క్రికెటర్ చాహల్, ధనశ్రీ వర్మ రెండున్నరేళ్ల నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%దీ% కింద పరస్పర అంగీకారంతో విడాకులు మంజూరు చేయాలని వీరు ముంబై ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఫిబ్రవరి 5, 2025న చాహల్, ధనశ్రీ వర్మ విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కారు. అయితే తమకు ఆరు నెలల గడువు వద్దని, ఇద్దరం పరస్పర అంగీకారంతోనే విడిపోవాలని నిర్ణయం తీసుకున్నట్లు ఫ్యామిలీ కోర్టుకు తెలిపారు. డిసెంబర్ 2020లో కరోనా సమయంలో చాహల్, ధనశ్రీ వర్మ వివాహం చేసుకున్నారు. భేదాభిప్రాయాలు రావడం, తమ దారులు ఒకటి కాదని భావించిన ఈ జంట దాదాపు రెండున్నరేళ్లు నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. తమ దారులు వేరని, విడాకులు కావాలని ముంబై ఫ్యామిలీ కోర్టును ఫిబ్రవరిలో ఆశ్రయించారు. విడాకుల సందర్భంగా భార్య ధనశ్రీ వర్మకు చాహల్ రూ. 4.75 కోట్లు భరణంగా ఇవ్వాలని కోర్టు నిర్ణయించగా క్రికెటర్ అంగీకరించాడు. ఇందులో ఇప్పటికే రూ.2.37 కోట్లు చెల్లించగా.. మిగిలిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. పరస్పర అంగీకారంతో విడిపోతున్నారని ఫ్యామిలీ కోర్టు వీరికి విడాకులు మంజూరు చేయనుంది. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%దీ% కింద విడాకుల కోసం నిర్దేశించిన 6 నెలల గడువును రద్దు చేయాలని కోరుతూ యుజ్వేంద్ర చాహల్, అతని భార్య ధనశ్రీ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు బాంబే హైకోర్టు బుధవారం అనుమతించింది. చాహల్ ఐపీఎల్ పాల్గొంటారనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుని రేపటిలోగా విడాకుల పిటిషన్ పై నిర్ణయం తీసుకోవాలని ఏకసభ్య ధర్మాసనం జడ్జి జస్టిస్ మాధవ్ జాందార్ ఫ్యామిలీ కోర్టుకు సూచించారు. ఇక సోషల్ మీడియాలో భార్యాభర్తలిద్దరూ చాహల్, ధనశ్రీ వర్మ ఒకరినొకరు అన్ ఫాలో చేసుకున్నారు.

# పంత్ నాయకత్వంలో లఖ్‌నవూ టైటిల్ గెలుస్తుంది

## బ్యాటర్ కమ్ వికెట్ కీపర్ నికోలస్ పూరన్

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. గత మూడు సీజన్లలో రెండు సార్లు ప్లేఆఫ్స్ చేరిన ఆ జట్టు, 2024 సీజన్ లో మాత్రం లీగ్ స్టేజ్ లోనే ఇంటి ముఖం పట్టింది. అయితే ఈ సారి కొత్త కెప్టెన్ పంత్ నాయకత్వంలో బరిలోకి దిగుతోన్న ఆ జట్టు ఎలాగైనా టైటిల్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశాడు ఆ జట్టు కీలక బ్యాటర్ కమ్ వికెట్ కీపర్ నికోలస్ పూరన్. ట్రోఫీని గెలుచుకునేందుకు తమ జట్టు ఎలా సన్నద్ధమవుతుందో, ఎలాంటి వ్యూహాలు రచిస్తున్నదో తెలిపాడు.టైటిల్ అనేది ఈజీగా సాధించే విషయం కాదని చెప్పకనే చెప్పాడు నికోలస్ పూరన్. "ముందుగా జట్టు ఎలా సన్నద్ధమవుతోంది, గెలవడం కోసం మనం ఏం చేయాలనేది అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అన్నింటికీ పరిగణలోకి తీసుకుని ఇప్పటికే మేము ఈ సీజన్ లో జట్టుకు అవసరమైన మార్పులు చేశాం. ఈ సీజన్ తో ప్రత్యేకంగా నిలుస్తుందని ఆశిస్తున్నాను." అని చెప్పుకొచ్చాడు."రిషభ్ పంత్ ఓ ప్రత్యేకమైన వ్యక్తి. క్రికెటర్ గా కూడా అతడు స్పెషల్ పర్సన్. ఈ సీజన్ లో అతడు జట్టును ఎలా ముందుకు తీసుకెళ్తాడోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. 100కి 100 శాతం అతడికి సపోర్ట్ గా నిలుస్తాం. ఆన్ ఫీల్డ్, ఆఫ్ ఫీల్డ్ లో అతడిని అండగా ఉంటాం. ఈ సీజన్ ఎంతో ఎక్సైటింగ్ గా ఉంటుందని మేం భావిస్తున్నాం." "నేను ఓపెన్ బుక్ లాంటోడిని. నాకు క్రికెట్ పై మంచి పట్టు ఉందని పంత్ కు తెలుసు. ఏ సమయంలోనైనా, ఎలాంటి పరిస్థితులోనైనా నేను అతడి దగ్గరికి వెళ్లి మాట్లాడగలను. పంత్ కూడా అంతే. మా ఇద్దరి మధ్య మంచి బంధం ఉంది. మా ఇద్దిరి మధ్య ఎలాంటి ఇబ్బందులు, మనస్పర్థలు కానీ లేవు. నా సపోర్ట్ అతడికి 100 శాతం ఉంటుంది. నేను జట్టుకు ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటాను. జట్టుకు ఏ సాయం చేసేందుకైనా సిద్ధంగా ఉన్నాను." "కచ్చితంగా. మా జట్టుకు ఇది పెద్ద దెబ్బ. మేం ఈ ముగ్గురితో ప్రణాళికలు రచించాం. కానీ దురదృష్టవశాత్తు ఈ కీలక బౌలర్లంతా ఇప్పుడు గాయపడ్డారు. ఈ సీజన్ లో ఏ దశలోనైనా వారు తిరిగి కోలుకుని వచ్చి జట్టుకు తమ సేవలను అందిస్తారని భావిస్తున్నాం.ఇక కోచింగ్ స్టాఫ్ లో జహీర్ ఖాన్ మాతో ఉన్నాడు. అతడు లెజెండ్. ఎంతో మందికి రోల్ మోడల్. అతడి నుంచి బౌలర్లు చాలా నేర్చుకున్నారు. ఈ టోర్నీ రెండు నెలల పాటు సాగుతుంది. అతడు యంగ్ బౌలర్స్‌తో కలిసి పనిచేయడం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది."

# రూ.8.67 లక్షల కోట్లు

## రెండు రోజుల్లో పెరిగిన మదుపరుల సంపద

## మరో 1,131 పాయింట్లు పుంజుకున్న సెన్సెక్స్

## మళ్లీ 75వేల మార్కును అందుకున్న సూచీ

## 326 పాయింట్లు ఎగబాకిన నిఫ్టీ

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల జోష్‌లో కదలాడుతున్నాయి. వరుసగా రెండోరోజూ సూచీలకు కొనుగోళ్ల మద్దతు లభించింది. ఈ క్రమంలోనే మదుపరుల సంపద లక్షల కోట్ల రూపాయల్లో పెరిగింది. బాంబే స్టాక్ ఎక్సేంజ్ (బీఎస్ఈ)లో నమోదైన కంపెనీల మార్కెట్ విలువ రూ.8.67 లక్షల కోట్లు ఎగిసింది. సోమవారం లాభాలనూ పరిగణనలోకి తీసుకుంటే సెన్సెక్స్ 1,472.35 పాయింట్లు పుంజుకోవడం కలిసొచ్చింది. ఇక మంగళవారం ఐసీఐసీఐ బ్యాంక్, ఎల్అండ్‌టీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటర్స్, ఏషియన్ పెయింట్స్ తదితర షేర్లను కొనేందుకు ఇన్వెస్టర్లు అమితాసక్తిని కనబర్చారు. రియల్టీ, ఇండస్ట్రియల్స్, కన్స్యూమర్ డిస్క్రిషనరీ, క్యాపిటల్ గూడ్స్, ఆటో, పవర్, ఆర్థిక సేవలు, బ్యాంకింగ్ రంగాల షేర్లు మెరిశాయి. ఈ క్రమంలోనే బీఎస్ఈ సెన్సెక్స్ 1,131.31 పాయింట్లు లేదా 1.53 శాతం ఎగిసి 75వేల మార్కుకు ఎగువన 75,301.26 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 1,215.81 పాయింట్లు ఎగబాకింది. నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 325.55 పాయింట్లు లేదా 1.45 శాతం పెరిగి 22,834.30 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టడం, భారత్‌సహా చాలా దేశాల కరెన్సీలతో చూస్తే డాలర్ విలువ బలహీనపడటం.. మార్కెట్ సెంటిమెంట్‌ను పెంచిందని నిపుణులు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు.

### రూ.4 లక్షల కోట్లకు చేరువలో..

బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ మళ్లీ రూ.4 లక్షల కోట్లకు చేరువైంది. ఈ రెండు రోజుల్లో మదుపరుల సంపద రూ.8,67,540.05 కోట్లు పెరగడంతో మొత్తం సంపద రూ.3,99,85,972.98 కోట్ల (4.61 ట్రిలియన్ డాలర్ల)కు చేరింది. మంగళవారం ఒక్కరోజే రూ.7 లక్షల కోట్లు పుంజుకోగా.. సోమవారం రూ.1.67 లక్షల కోట్లు పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు రావడం, రష్యా–ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరుగుతుందన్న అంచనాలు, చైనా ఉద్దీపన చర్యలు.. స్టాక్ మార్కెట్లలో ర్యాలీకి దోహదం చేసినట్టు ట్రేడర్లు చెప్తున్నారు. ఇక బీఎస్ఈ మిడ్‌క్యాప్ 2.10 శాతం, స్మాల్‌క్యాప్ 2.73 శాతం పెరిగాయి.

### కోలుకున్న ఓలా ఎలక్ట్రిక్ షేర్లు

ఓలా ఎలక్ట్రిక్ షేర్లు పుంజుకున్నాయి. బీఎస్ఈలో కంపెనీ షేర్ విలువ 12.56 శాతం ఎగిసి రూ.52.80 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 15.86 శాతం పెరిగి రూ.54.35 వద్దకు వెళ్లింది. అయితే మార్కెట్ ఆరంభంలో రికార్డు కనిష్ఠాన్ని తాకుతూ రూ.46.32కు పడిపోవడం గమనార్హం. ఆర్థికపరమైన కారణాలతో సోమవారం 7 శాతానికిపైగా నష్టాలను ఓలా ఎలక్ట్రిక్ షేర్లు మూటగట్టుకున్న విషయం తెలిసిందే. ఇక ఎన్ఎస్ఈలో 12.44 శాతం వృద్ధితో రూ.52.77 వద్ద షేర్ విలువ ముగిసింది. మొత్తానికి తాజా లాభాలతో కంపెనీ మార్కెట్ విలువ రూ.2,597.98 కోట్లు ఎగిసి రూ.23,289.18 కోట్లకు చేరింది.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# నెలాఖరుకల్లా.. ఆరోగ్య బీమాలోకి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్

## హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో వాటా కొనుగోలుపై తుది దశకు చర్చలు

## ఎల్ఐసీ సీఈవో సిద్ధార్థ మహంతి

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ).. ఆరోగ్య బీమాలోకి ఈ నెలాఖరుకల్లా అడుగు పెడుతామన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నది. వచ్చే రెండు వారాల్లో ఓ ఆరోగ్య బీమా కంపెనీలో వాటాను చేజిక్కించుకుంటామన్న ఆశాభావాన్ని మంగళవారం ఎల్ఐసీ ఎండీ, సీఈవో సిద్ధార్థ మహంతి వెలిబుచ్చారు. అయితే ఏ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో వాటాను కొనబోతున్నారో అనేది చెప్పని మహంతీ.. మార్చి 31లోగా కొంటామన్న నమ్మకాన్ని మాత్రం కనబర్చారు.ఇక్కడ జరిగిన జీసీఏ25 కార్యక్రమానికి హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'ఆరోగ్య బీమాలోకి ఎల్ఐసీ రావడం అనేది సహజం. ఈ అంశంపై తుది దశలో చర్చలున్నాయి' అన్నారు. అయితే హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో మెజారిటీ (51 శాతం) వాటా కొనబోమని, అయినప్పటికీ ఎంత? కొనాలన్నది కంపెనీ బోర్డు నిర్ణయిస్తుందన్నారు. కాగా, మణిపాల్‌సిగ్నాలో రూ.4,000 కోట్లతో వాటాను ఎల్ఐసీ కొనబోతున్నదన్న ప్రచారం జరుగుతున్నది.

### వందేండ్ల బాండ్లు ఇవ్వండి

దీర్ఘకాలిక ప్రభుత్వ బాండ్లను జారీ చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కు ఎల్ఐసీ విజ్ఞప్తి చేసింది. వందేండ్ల బాండైనాసరే తేవాలని మహంతి కోరారు. జీవిత పాలసీలను అమ్ముతున్నందున దీర్ఘకాలిక బాండ్లలో పెట్టుబడుల అవసరం ఉన్నదన్నారు. కాగా, 20–30 ఏండ్ల బాండ్లకు ఆర్బీఐ అనుమతినిస్తూ వస్తున్నది. ఈ క్రమంలో 40 ఏండ్ల బాండ్లకూ సుముఖత వ్యక్తం చేస్తున్నదన్న మహంతీ..

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం ఫలించిన ఫలితం

-30 ఏళ్ల పోరాటం.. కుల గణన

-మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రవి



**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**

మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం వల్లనే కుల గణన బిల్లు అసెంబ్లీలో చట్టబద్ధత చేశారని రాయపోల్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రాయపోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకాయలు పేల్చి స్వీట్లు ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారు సంతోష్, ప్రధాన కార్యదర్శి నర్సింలు, రాయపోల్ గ్రామ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు స్వామి, ఉదయపూర్ గ్రామ అధ్యక్షులు కర్ణాకర్, తుడుమ్ వాల్మీకి, గణేష్, చింతకింది కనకరాజు, అయ్యగల్ల రవి, సాయి, కనకయ్య, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**



వెనుకబడిన విద్యార్థుల కొరకై అనగా సి గ్రేడ్ విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత లెర్నింగ్ టూల్స్ ను బుధవారం నాడు దౌల్తాబాద్ మండలంలోని ప్రాథమిక పాఠశాల ఇందుప్రియాల్ జడ్.పి.హెచ్.ఎస్ ఇందుప్రియాల్ లో మండల విద్యాధికారి గజ్జల కనకరాజు మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండీ. అఫ్జల్ హుస్సేన్ గార్ల చేతుల మీదుగా ప్రారంభించబడటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల కొరకై వారిలో అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థుల కొరకై అభ్యసన స్థాయిని అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందుప్రియల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి గారు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సీఆర్పీలు నగేష్, కుమార్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పట్ల సంబరాలు......

**కోదాడ అక్షిత ప్రతినిధి**



అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కోదాడ పట్టణంలో మార్కెట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని బాణాసంచా కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతబాబు మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా తమ జాతి వర్గీకరణ కోసం పోరాడుతున్నదని సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, కార్యదర్శి స్వామి, నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు, కోదాడ పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని, వెంకటి, సోమపంగు శీను, కుడుముల కళ్యాణ్, చంటి,రాజా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా ఉద్యోగం రాజకీయాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి, దశాబ్దాలుగా కొనసాగిన ఎస్సీ వర్గీకరణ హేతబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం తెలిపిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేసి బాణసంచా కాల్చి మిఠాయి పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల ప్రజల ఆంకాక్షను ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని, విద్య వైద్యం రాజకీయాలలో గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్ కల్పించిదని , రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని వర్గాలుగా అభివృద్ధి చెందుతుందని, రానున్న రోజుల్లో మిగిలిన పథకాలని అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల సీనియర్ నాయకులు కృష్ణమాచార్యులు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, వల్లపు కుమార్, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, ఉల్లెంగుల యాదగిరి, ఉల్లెంగుల నరసయ్య, కందికట్ల రాజయ్య, చెవ్వ కాశీనాథం, రెంటాల గోవర్ధన్ రెడ్డి, కాంచనపల్లి వనజారాణి, రావుల వెంకటరెడ్డి, విజయ్ నాయక్, మండల నాయకులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డ్స్ అన్ని రకాల పెన్షన్స్ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సిపిఎం జనగామ జిల్లా కమిటీ సమావేశం రాపర్తి రాజు అధ్యక్షతన జిల్లా కమిటీ కార్యాలయంలో జరిగింది . ఈ సమావేశంలో తెలంగాణ సాయుధ పోరాట యోధు రాలు కామ్రేడ్ అమరజీవి మల్లు స్వరాజ్యం... రెండవ వర్ధంతి సందర్భంగా జిల్లా కమిటీ నివాళులు అర్పించారు. అనంతరం కనకా రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు 6 గ్యారంటీలు అమలు పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డ్స్ పెన్షన్స్ ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు ప్రజా సమస్యలు పట్టించు కోకపోవడం వలనటిఆర్ఎస్ఓడించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చి 16నెలలు అవుతున్న పేదలకు ఇచ్చిన ముఖ్యమైన వాగ్దానాలు అతిగతి లేకుండా పోయింది. ఈరోజు



బడ్జెట్లోఅయినా పూర్తిస్థాయిలో ఆరు గ్యారెంటీలు పరిస్థితి కనబడటం లేదన్నారు ముఖ్యంగా ప్రాజెక్టులు విద్య వైద్యం ఉద్యోగ అవకాశాలు వ్యవసాయ రంగం నిధులు తక్కువగానే కేటాయించడం ఈ బడ్జెట్లో జనగామ జిల్లాకు దేవాదుల ప్రాజెక్టు సరిపోను డబ్బులు కేటాయించలేదన్నారు అదేవిధంగా యువతకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు నిధులు ఈ బడ్జెట్లో లేవన్నారు జిల్లాలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు విద్యా వైద్య రంగానికి జిల్లాకు ఉపయోగపడే విధంగా నిధులు కేటాయించలేదన్నారు ఇప్పటికైనా బడ్జెట్లో జిల్లాకు ఉపయోగ పడే విధంగా సవరించి ప్రజలు ఆదుకునే విధంగా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ. అహల్య, సాంబరాజు యాదగిరి, సింగారపు రమేష్, బొట్ల శేఖర్, రాపర్తి సోమయ్య, బూడిద గోపి, జోగు ప్రకాష్ , బెల్లంకొండ వెంకటేష్, మునిగల రమేష్ ఎండి షబానా, బోడ నరేందర్, భూక్యచందు నాయక్, చిట్యాల సోమన్న, కోడెపాక యాకయ్య, పాల్గొన్నారు.

## ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే సమాజంలో మంచి గౌరవం

### జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

**చేర్యాల,అక్షిత ప్రతినిధి:**





ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ అన్నారు. బుధవారం చేర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ మొదట వార్డులలోని రోగులను డాక్టర్ అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకొని, హాస్పిటల్ పనితీరును మెరుగుపరుచుకునే విధంగా డాక్టర్కు సూచనలు చేసినారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను మరియు హాస్టల్ను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి కీలకమని శ్రద్ధతో చదివి పరీక్షల్లో 10/10 సాధించాలని అన్నారు. మనం ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని విద్యార్థులకు సూచించారు. పిల్లలకు పెట్టే ఆహారాన్ని మరియు పరిసరాలను పరిశీలించి మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అనంతరం కురుమవాడలో గల అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి వారు పెడుతున్న భోజనము మరియు ఆ పిల్లలతో ఏవిధంగా ఉంటున్నారు అడిగి తెలుసుకుని, టీచర్ కు కొన్ని సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్, ఎంపీడీవో మహమూద్ అలీ, మున్సిపల్ కమిషనర్ ఎస్ నాగేందర్, మరియు ఎంఈఓ రచ్చ కిష్టయ్య, డాక్టర్ దేవేందర్, ఆర్ఐ రాజేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బీసీ రాజ్యాధికారానికి ఇది తొలిమెట్టు

### అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఏకగ్రీవ తీర్మానం హర్షనీయం

### తెలంగాణ బీసీ రాష్ట్ర నాయకులు సిరికొండ శ్రీనివాస్.

**కోదాడ అక్షిత ప్రతినిధి**



బీసీలకు విద్య, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ చేసిన కామారెడ్డి డిక్లరేషన్కు కట్టుబడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అసెంబ్లీలో చట్టబద్ధం చేస్తూ తీర్మానం చేయడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ రాష్ట్ర నాయకులు సిరికొండ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కోదాడ పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కులగణన, బీసీలకు రా వాల్సిన ప్రయోజనాలపై 1950లో వేసిన కాకా కాలేల్కర్ కమిషన్ మొదలుకొని బీపీ మండల్ కమిషన్ వరకు బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్ల వాటాను తేల్చా లని సిఫార్సు చేసినప్పటికీ ఏ ప్రభుత్వమూ ముందుకు రాకపోవడం శోచనీయమన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వే షన్లను అమలు చేయడానికి నిర్ణయించుకొ ని. అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షనీయమన్నారు. బీసీలు రాజ్యాధికారాని కి చేరువ కావడానికి ఈ నిర్ణయం మొదటి మెట్టులా భావించాలన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం చేసి తదుపరి కార్యాచరణ కోసం కేంద్రానికి పంపి చేతులు దులుపుకు న్నట్లుగా కాకుండా, బీసీ బిల్లుకు చట్టబద్ధత రావాలంటే బిల్లును షెడ్యూల్ 9లో చేర్చాలి. ఆర్టికల్ 31 (సీ) ప్రకారం రాష్ట్రపతి ఆమోద ముద్ర వేస్తేనే బిల్లు షెడ్యూల్ 9 లో చేరి చట్ట బద్ధత వస్తుందని ఆ దిశవైపుగా రాష్ట్ర ప్ర భుత్వం అన్ని పక్షాలను కలుపుకొని పోయి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. తమిళనాడులో 69% రిజర్వేషన్లు అమలవుతు న్నాయని, అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత రిజర్వేషన్ బిల్లులో ఆక్షేపనలు లేకుండా అత్యంత పకడ్బందీగా బిల్లును రూపొందించడం వల్లే కేంద్రం ఆమోద ముద్ర వేయాల్సి వచ్చిందని, అదే తరహాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం కూడా బిల్లు ఆమోదం విషయంలో కేంద్ర ప్రభుత్వ పెద్దల పై ఒత్తిడి తేవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు, మహిళా బిల్లుకు ఆమోద ముద్ర వేసిన కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లుకు కూడా ఆమోదం తెలుపుతుందనే విశ్వాసం తమకుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు యువకుల పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి

**మిర్యాలగూడ, మార్చి 19 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఆసరాగా ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మిర్యాలగూడ పట్టణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి బాధితులకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం లాంటివని వేణుగోపాల్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, మాజీ కౌన్సిలర్లు రామకృష్ణ, బల్గూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## వర్గీకరణపై ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకుంటాం

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి



**మిర్యాలగూడ, మార్చి 19 అక్షిత ప్రతినిధి :**

ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్లో ఆయన అధ్యక్షతన జరిగిన మాలల ఆత్మగౌరవ సభలో రేవంత్ రెడ్డి సర్కార్ పై విరుచుకుపడ్డారు. అశాస్త్రీయంగా చేసిన వర్గీకరణ బిల్లును అడ్డుకుంటామన్నారు.రాష్ట్రంలో మాలలు ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా వెనుకబడి ఉన్నారన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్ర వెళ్ళిపోయిన మాలలను కూడా తెలంగాణలో చూపించే విధంగా 2011 జనాభా లెక్కలను ప్రాతి ప్రతికగా ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. వర్గీకరణ పై సుప్రీంకోర్టు కేవలం సూచన మాత్రమే చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం బిల్లును ఆమోదించడం అన్యాయమన్నారు. శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టేముందు ఎస్సీ జాతీయ కమిషన్, పార్లమెంటు ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎలా ఆమోదిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాన్ని చూసైనా రేవంత్ రెడ్డి సోయి తెచ్చుకోవాలన్నారు. మాలల ఆత్మగౌరవం దెబ్బతీనేలా వర్గీకరణకు ఆమోదం తెలిపిన కాంగ్రెస్ పార్టీని రాబోయే రోజుల్లో బొంద పెడతామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పైన సుప్రీంకోర్టులో కేసు వేసి న్యాయపోరాటం చేస్తామన్నారు. దళితుల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందేందుకే అగ్రవర్ణ పార్టీలు వర్గీకరణకు మద్దతు తెలిపారన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా బొప్పాని నగేష్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసి నియామక పత్రం అందజేశారు. సమావేశంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, సీనియర్ నాయకులు కోడిరెక్క షౌరి, చిక్కుడు గుండాల అధ్యక్షులు రాజకుమార్, లక్ష్మణ్, జాతీయ అధ్యక్షులు పున్నమ్మ, ధనమ్మలు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు ఆమోదం

### మిఠాయిల పంపిణి చేసిన బీసీ నేతలు

**మిర్యాలగూడ, మార్చి 19 అక్షిత ప్రతినిధి :**

బీసీలకు విద్యా,ఉద్యోగాల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రాజకీయ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వేంకటేశ్వర్లు ముదిరాజ్ హర్షం వ్యక్తం చేస్తు పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చట్టం బీసీల మొదటి పోరాట విజయమని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ చట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, బిల్లుకు బేషరతుగా మద్దతు తెలిపిన బిఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల నేతలకు సమస్త బీసీ సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. బీసీ బిల్లు ఆమోదం తదుపరి అమలు కోసం ఢిల్లీ కేంద్రంగా జరిగే పోరాటంపై అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్, ముదిరాజ్, నక్క నాగరాజ్, శంకర్, చందు, రవి, సిద్దు, గోపి, కిషోర్, శివ, మున్నా, మహేందర్, నవీన్, వెంకటేష్, దిలీప్, సాయి పాల్గొన్నారు



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# శివగామి లాంటి రోల్ ఇచ్చిన ఇక చేయను..

## సినిమాలకి గుడ్ బై చెప్పిన నటి హేమ

నటి హేమ మంచి టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలలో తన నటనతో ప్రేక్షకులని ఎంతగానో అలరించింది. ఒకప్పుడు హేమ అంటే ఆమె నటించిన క్యారెక్టర్స్ గుర్తుకు వస్తాయి. ఇప్పుడు అయితే డ్రగ్స్ కేసూ.. ఇతర వివాదాలు.. అవి ఇవీ గుర్తొస్తుంటాయి . హేమ 'అతడు' సినిమాలో బ్రహ్మానందంతో కలిసి చేసిన కొన్ని సీన్స్‌కి జనాలు పొట్ట చెక్కలయ్యేలా నవ్వుకున్నారు. నటి హేమ ఎన్ని సినిమాలు చేసినా కూడా.. అతడు సినిమా గురించే అడుగుతుంటారు. అయితే అలాంటి పాత్రలు ఎప్పుడుచేస్తారు హేమా గారూ అని అడగగా, అలాంటి పాత్రలు కాదు.. అసలు ఇకపై ఎలాంటి పాత్రలు చేయనంటూ పెద్ద షాక్ ఇచ్చింది నటి హేమ.








# చేయనని చెప్పనుకానీ.. అలా అయితే చేస్తా..

'అర్జున్‌రెడ్డి' సినిమాలో కథానాయిక షాలినీ పాండే పోషించిన 'ప్రీతి' పాత్రను ఇష్టపడని ప్రేక్షకుడు ఉండడు. ఓ విధంగా ఆ సినిమా విజయంలో ఆ పాత్ర ప్రభావం చాలా ఉంది. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి పాత్ర షాలినీకి రాలేదనే చెప్పాలి. అయితే.. రీసెంట్‌గా ఆమె 'డబ్బా కార్టెల్' వెబ్‌సిరీస్‌లో నటించారు. ఆ సిరీస్ ఓటీటీలో పెద్ద హిట్. అందులో బలమైన మహిళగా కనిపించి, ప్రశంసలందుకుంటున్నది షాలినీ పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో 'మరోసారి 'అర్జున్‌రెడ్డి' లాంటి సినిమాలో ప్రీతి తరహా పాత్ర చేయాల్సివస్తే చేస్తారా?' అని ఓ విలేకరి అడగ్గా.. 'నేను కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో చేసిన సినిమా అది. ఇప్పుడు ఆ పాత్ర గురించి ఆలోచిస్తే అమాయకంగా అనిపిస్తుంది. ఆ పాత్రను ఇంకాస్త బలంగా రాయొచ్చేమో అనుకుంటున్నా. మరోసారి ఆ తరహా పాత్ర వస్తే చేయనని చెప్పను కానీ.. దర్శకుడితో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకొని అప్పుడు చేస్తా. అంతేకాదు, అప్పటికంటే ఇప్పుడు నటిగా పరిణితి చెందాను కాబట్టి ఇంకాస్త భిన్నంగా చేయడానికి ప్రయత్నిస్తా.' అంటూ చెప్పుకొచ్చింది షాలినీ పాండే.





# మల్టీస్టారర్‌కు అసలైన నిర్వచనం

మణిరత్నం దర్శకత్వంలో తాను నటిస్తున్న 'థగ్‌లైఫ్' సినిమా గురించి అగ్ర నటుడు కమల్‌హాసన్ ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. 'నాయగన్' వంటి కల్ట్‌క్లాసిక్ చిత్రాన్ని అందించిన ఈ ద్వయం 37 ఏండ్ల విరామం తర్వాత 'థగ్‌లైఫ్'తో ప్రేక్షకుల ముందుకురాబోతుండటం విశేషం. ఈ నేపథ్యంలో ఈ సినిమాపై ప్రశంసలు కురిపించారు కమల్‌హాసన్. ఈ చిత్రం ద్వారా మణిరత్నం మల్టీస్టారర్‌కు అసలైన నిర్వచనాన్ని అందించబోతున్నారని చెప్పారు. దక్షిణ, ఉత్తర భారతానికి చెందిన ప్రతిభావంతులైన నటీనటుల కలయికలో అద్భుతమైన కంటెంట్‌తో ఈ సినిమా రూపొందుతున్నదని తెలిపారు. "థగ్‌లైఫ్' నిస్సందేహంగా గ్రేట్ మల్టీస్టారర్ అవుతుంది. ఇందులో నటించేవారు తిరుగులేని స్టారడమ్‌ను సంపాదించుకుంటారు. ఎందరో యువనటులు ఇందులో భాగం కావడం ఆనందంగా ఉంది.



# సుకుమార్ సినిమాలో విలన్‌గా?

బాలీవుడ్ బాద్షా షారుక్‌ఖాన్‌తో అగ్ర దర్శకుడు సుకుమార్ ఓ సినిమాకు సన్నాహాలు చేస్తున్నారని, ప్రస్తుతం కథా చర్చలు జరుగుతున్నాయని గత కొద్ది నెలలుగా ముంబయి సినీ సర్కిల్స్‌లో గాసిప్స్ వినిపిస్తున్నాయి. షారుక్‌ను నెగెటివ్ షేడ్స్ ఉన్న పవర్‌ఫుల్ పాత్రలో ప్రజెంట్ చేస్తూ సుకుమార్ ఓ స్క్రిప్ట్ చేశారని, రూరల్ పొలిటికల్ కథాంశంతో కూడిన ఈ సినిమాలో షారుక్ ఖాన్ పాత్ర రా అండ్ రస్టిక్‌గా సాగుతుందని, ఇందులో సామాజిక అంతరాలను కూడా చర్చించారని ఆ గాసిప్స్ సారాంశం. అయితే ఇందులో నిజానిజాలు ఎలా ఉన్నా..ఈ సూపర్ కాంబో సాకారమైతే చూడాలని అభిమానులు మాత్రం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్‌లో ఎదురులేని హీరోగా ఉన్నారు షారుక్‌ఖాన్, ఇక 'పుష్ప-2'తో భారతీయ సినిమాలో కొత్త చరిత్ర సృష్టించారు సుకుమార్. ఈ నేపథ్యంలో వీరిద్దరి కాంబినేషన్ అంటే ఇక అభిమానులకు పండగే. బాక్సాఫీస్‌కు కాసుల వర్షమే అంటున్నారు.

# కల నిజమాయెగా.. కోరిక తీరేగా..

ప్రస్తుతం బాలీవుడ్‌లో రష్మిక ప్రభ ఓ స్థాయిలో వెలిగిపోతున్నది. 'యానిమల్'తో యువతరానికి కలల రాణిగా మారిన రష్మిక.. ఆలిండియా రికార్డులు కొల్లగొట్టిన 'పుష్ప2'తో స్టార్ హీరోయిన్‌గా అవతరించింది. ఇక 'ఛావా'తో నటిగా కూడా కితాబులందుకుంది. త్వరలో బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్‌తో కలిసి 'సికిందర్'తో రానుంది. ఈ సినిమా కూడా హిట్ అయితే.. ఇక రష్మికను బాలీవుడ్‌లో ఆపటం కష్టమే. ఇటీవల 'సికిందర్' షూటింగ్‌లో సల్మాన్‌తో తన అనుభవాలను మీడియాతో పంచుకున్నది రష్మిక. 'నేను చిన్నప్పట్నుంచీ సల్మాన్‌ఖాన్ అభిమానిని. ఆయనతో నటించాలనేది నా కల.

# జిలానీ ఇంట్లో ఇఫ్తార్ విందుకు హాజరైన మంత్రి పొంగులేటి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని ఖిల్లా బజార్ లో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకుడు జిలానీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇఫ్తార్ విందును ప్రారంభించి ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మంత్రిని ముస్లిం మర్యాదలతో ఘనంగా సత్కరించారు.

# ఎమ్మెల్సీ ని కలిసిన మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు



**అక్షిత / డిండి ప్రతినిధి :**

శాసన సభ్యుల కోటా నుండి ఇటీవలే శాసనమండలి సభ్యులు గా ఎన్నికైన సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నెల్లి కంటి సత్యం ను ఏ ఐ ఎస్ ఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ కార్యదర్శి బొడ్డు పల్లి జయంత్, డో కురి రమేష్ లు బుధవారం సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధుమ్ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**మారుపాక గోపాల్ ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్**



**అక్షిత / దేవరకొండ ప్రతినిధి :**

దేవరకొండ పట్టణ కేంద్రలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు మారుపాక గోపాల్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ గత 30 ఏళ్ల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అమలయిందని అన్నారు.రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగల కల నెరవేరిందని అన్నారు.డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీలలో అన్ని కులాలకు న్యాయం జరిగిందని అన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు,సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి పల్లె అనిల్, మండల అధ్యక్షుడు రోహిత్, సైదులు, నాగేష్, సంతోష్, నరేష్ కుమార్, రాజు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి 10/10 సాధించాలి

చేర్యాల, అక్షిత ప్రతినిధి: పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి పేరు సంపాదించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ అన్నారు. బుధవారం చేర్యాల మండలంలోని పోతిరెడ్డి పల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్ పెన్నులను అందజేసిన జింకల పర్వతాలు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేపు జరిగే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి జిల్లాలోని నంబర్ వన్ గా ర్యాంకులు సాధించి మీ తల్లిదండ్రులకు, మన గ్రామ పాఠశాలకు మంచి పేరు వచ్చే విధంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఎంఈఓ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పర్వతాలు యాదవను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ రచ్చ కిష్టయ్య, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు గర్నెపల్లి చంద్రం, కొక్కoడ వినోద్, పోలజు రాజబాబు, దుబ్బాక కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనిధి అమౌంట్ వాడితే క్రిమినల్ కేసులు





**మిర్యాలగూడ, మార్చి 19 అక్షిత ప్రతినిధి :**

శ్రీనిధి అమౌంట్ రిసోర్స్ పర్సన్స్, ఇంకెవరైనా వాడుకుంటే క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ శ్రీనిధి జడ్ఎం. అనంత కిషోర్ ఆర్ఎం బి శ్రీలేఖ హెచ్చరించారు. బుధవారం స్థానిక మునిసిపల్ కార్యాలయం మీటింగ్ హాలులో పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం (మెప్మా)రిసోర్స్ పర్సన్స్ సమావేశం లో వారు మాట్లాడుతూ మెప్మా నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు రిసోర్స్ పర్సన్స్ శ్రీనిధి బకాయిల విషయంలో ఈనెల 31 లోగా పూర్తిగా చెల్లించాలని అన్నారు. స్వయం సే సమృద్ధి పనులు పూర్తి చేయాలని, డాటా సేకరణ పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యూసుఫ్ మాట్లాడుతూ ఆస్తిపన్ను ఎల్ఆర్ఎస్ ఈనెల 31లోపు 100శాతం వసూలు చేయాలని అన్నారు. అదేవిధంగా ఇచ్చిన కొత్త సంఘాలు ఖచ్చితంగా టార్గెట్ పూర్తి చేయాలని అన్నారు. శ్రీనిధి నుంచి ఇప్పటివరకు16.84 కోట్లు రుణాలు ఇవ్వగా 2.72 అందులో కోట్లు పెండింగ్లో బకాయి ఉన్నాయన్నారు. సమావేశంలో మెప్మా టిఎంసి పి.ఐక్కయ్య సిఓ వెంకటేశ్వర్లు సతీష్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే బాలునాయక్ చిత్రపటానికి పాలాభిషేకం



**అక్షిత / డిండి ప్రతినిధి :**

ఎస్సీ వర్గీకరణ, బీసీ లకు 42% రిజర్వేషన్ బిల్లుకు మంగళవారం మంత్రి వర్గం ఆమోదం తెలుపడంతో పాటు అసెంబ్లీలో బిల్లు పాస్ చేయడం జరిగింది ఈ సందర్భంగా డిండి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మండల వర్కింగ్ ప్రసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డమిడి సాయి,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మండల ఎస్సీ ఎస్టీ బీసీ విభాగాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కాయక్రమాన్ని విజయవంతం చేశారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చింతిరాల సురేందర్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ , బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లులకు మంగళవారం మంత్రివర్గం ఆమోదం తెలపడంతో పాటు అసెంబ్లీలో బిల్ పాస్ చేయడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణను ఎస్సీ వర్గీకరణ చట్టంతో ఎస్సీలకు న్యాయం జరిగిందని తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు ఉస్తెల నారాయణరెడ్డి ,కాంగ్రెస్, సిపిఐ, ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ యువజన సంఘం తదితరులు పాల్గొన్నారు.

## గేట్ 2025 అగ్రికల్చర్ ఇంజినీరింగ్ విభాగంలో వరంగల్ వాసికి ఆల్ ఇండియా మొదటి ర్యాంకు

వరంగల్, అక్షిత బ్యూరో:

ఫిబ్రవరి లో దేశ వ్యాప్తంగా గేట్ 2025 అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కి ఎగ్జామ్ జరగగా గురువారం ఫలితాలు విడుదల చేశారు. ఇందులో వరంగల్ దేశాయిపేట నివాసి కీర్తి రేవంత్ కుమార్ తండ్రి నాగరాజు కి మొత్తం 100 మార్కులకు గాను 74.67 మార్కులు రాగా దేశంలో మొదటి ర్యాంక్ సాధించడం జరిగిందనీ ఇందుకుగాను తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేసి అభినందించారు. ఎంతో కష్టపడి చదివినందుకు తగిన ఫలితం లభించిందని కీర్తి రేవంత్ ఆనందాన్ని వ్యక్తం చేయగా స్థానికులు అభినందించారు.



# బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా స్థాయి సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి

**బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నహీం**



**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఈనెల 20న గురువారం సూర్యాపేట జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు వారు తెలిపారు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా స్థాయి సన్నాక సమావేశాన్ని విజయవంతం చేయగలరని బిఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ పిలుపునిచ్చారు. ఈ రోజు కోదాడ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా మాన్యశ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో ఏర్పడిన భారత రాష్ట్ర సమితి పార్టీ 2025 ఏప్రిల్ 27 న 25 వసంతాలు పూర్తిచేసుకొని సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకునే తరుణంలో ఆ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునేందుకు బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లాల పర్యటనలు చేపడుతున్నారు. అన్నారు అందులో భాగంగా రేపు ఉదయం 10:30 గం.లకు సూర్యాపేట జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరగనున్న జిల్లా స్థాయి సన్నాహక సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేయనున్నారు. కావునా ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దొంగరి శ్రీనివాస్ మైనారిటీ నాయకులు షేక్ దస్తగిరి, షేక్ యాకూబ్, షేక్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ జనం

## బడ్జెట్ ఆరు గ్యారెంటీలను విస్మరించింది

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**

అట్టహాసంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన జరిగిందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌పై కిషన్‌రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసిందన్నారు. పదేళ్లపాటు–భారాస రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అగాథంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపై నుంచి పొయ్యిలోకి పడేసినట్టు చేసింది. గతేడాది బడ్జెట్ పెట్టినప్పుడు తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. 15 నెలలు పాలించిన తర్వాత కూడా ఆరు గ్యారంటీ–లు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. అంకెల గారడీ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిన బడ్జెట్ ఇది. ఎన్నికల హామీలపై ప్రజలు ఆశలు వదులుకోవాలని బడ్జెట్ నిరూపించింది. ప్రభుత్వ ఆదాయం, రాబడిపై కనీస అవగాహన లేకుండా అంచనాలు రూపొందించారు' అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# అనర్హులకే బిపిఎల్ ప్రయోజనాలు

## రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారింది

## సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి**

రేషన్ కార్డుల అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారిందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హులకు రేషన్ కార్డులు అందడం లేదని సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తలసరి ఆదాయం పెరుగుతుందని చెప్పే రాష్ట్రాలు కూడా బీపీఎల్ కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని చెబుతాయని ధర్మాసనం పేర్కొంది. పేదలకు న్యాయం చేస్తున్నామని చెప్పుకునేందుకే రాష్ట్రాలు రేషన్ కార్డుల లెక్కలు చెబుతున్నాయని.. వాస్తవానికి మాత్రం పేదలకు రేషన్ ఫలాలు అందడం లేదని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అనర్హులే ఎక్కువగా బీపీఎల్ ప్రయోజనాలు పొందుతున్నారని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల రేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

గురువారం, 20 మార్చి 2025 పేజీలు : 8

## కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ



వార్త 8లో

# సాధారణ ప్రసవాలను చేయాలి

**తిపురారం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీలు**



**త్రిపురారం, అక్షిత న్యూస్ :**

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం స్థాయిలో సాధారణ ప్రసవాలను చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టరు, ఓపి రిజిస్టర్, స్టెరిలైజేషన్ రిజిస్టర్ లను పరి శీలించి సిబ్బంది నూటికి నూరు శాతం హాజరు ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపి రోజుకు 40 నుండి 50 మంది వస్తున్నారని తెలుసుకొని ఓపిని పెంచాలని, వచ్చిన ప్రతి పేషెంట్ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ,ఏ లాంటి రోగులు పిహెచ్ సి కి వస్తున్నారని డాక్టర్ రమావత్ శంకర్ ను అడగగా, షుగర్,బి పి పేషెంట్లు ఎక్కువగా వస్తున్నారని ,ఎల్సిడి, జ్వరంతో బాధపడే కేసులు వస్తున్నాయని డాక్టర్ బదులు ఇచ్చారు. గత నవంబర్ నుండి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో సంభవించిన శిశు మరణాల వివరాలు అడుగగా, నవంబర్లో మాత్రమే ఒక కేసు నమోదయిందని, ఇప్పటివరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదని డాక్టర్ చెప్పారు. ఎన్ని ప్రస వాలు చేస్తున్నారని ప్రశ్నించగా? జనవరి ఫిబ్రవరిలో ప్రసవాలు...మిగతా 2లో



## పది విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణి

వార్త 8లో



## జానంపేట పీహెచ్ సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

వార్త 8లో

## బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

**ఆలేరు అక్షిత ప్రతినిధి మార్చి 19:**

బొమ్మలరామారం: మండలం చీకటిమామిడి శ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ కి ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు, మాజీ సర్పంచులు,నాయకులు అందజేశారు.



## ఆత్మీయత మత సామరస్యానికి

# ప్రతీక ఇఫ్తార్

-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి ఇఫ్తార్ దావత్

వార్త 2లో





## నేత్రదానంతో ఇతరులకు కంటి చూపు

వార్త 8లో

# సాధారణ ప్రసవాలను చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయలేదని తెలుసుకొని పి హెచ్ సి పరిధిలో తప్పనిసరిగా ప్రసవాలు నిర్వహించాలని చెప్పారు. కొత్తగా పెళ్లయిన వారికి ,గర్భిణీ స్త్రీలకు వారు తీసుకునే పౌష్టికాహారం పై అవగాహన కల్పించే విధంగా ఆశలకు శిక్షణ ఇవ్వాలన్నారు. త్రిపురారం పిహెచ్ సి పరిధిలో ఎలాంటి మాతా మరణాలు లేవని డాక్టర్ కలెక్టర్ కు తెలిపారు .ఎన్సిడి, పిసిడి కేసులు,అంబులెన్స్ ఇతర సౌకర్యాలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా త్రిపురారం పిహెచ్ సి పాతబడిపోయినందున మరమ్మతులు లేదా కొత్త బిల్డింగ్ మంజూరు చేయాలని వైద్యాధికారి కోరగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని తెలిపారు.ఆ తర్వాత జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రేషన్ కార్డుల కోసం కొత్తగా వచ్చిన దరఖాస్తుల అప్లోడింగ్ ను కంప్యూటర్ ద్వారా ఆన్లైన్లో పరిశీలించారు. 135 దరఖాస్తుల కొత్తగా వచ్చాయని ,వాటిలో 5 దరఖాస్తులు అప్లోడ్ చేయడం జరిగిందని, 75 ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ కూడా సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్లను తనిఖీ చేశారు. కాగా ప్రతిరోజు పిహెచ్ సి కి 30 నుండి 40 మంది వస్తారని, అక్టోబర్లో 80 మంది వరకు పేషెంట్లు వస్తారని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం డాక్టర్ ప్రియాంక ,డాక్టర్ శిరీషలు జిల్లా కలెక్టర్ కు వివరించగా ..ఏఎన్ సీ రిజిస్టర్ ,మొదటి మూడు నెలల్లో ఏఎన్ సి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలంలో బాలింతలకు ఓఆర్ ఎస్ పాకెట్లు ఇచ్చేలా అంగన్వాడీలకు ఇవ్వాలని, పిహెచ్ సి పరిధిలో మాత మరణాల గురించి అడగగా ,గత సంవత్సర కాలంలో ఎలాంటి మాత మరణాలు సంభవించలేదని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు ,చిన్నపిల్లలకి పౌష్టికాహారం, యాంటీనాటల్ పరీక్షలు, తదితర అన్ని అంశాలపై ఆశాలతో సమీక్షించాలని అన్నారు. పెద్దదేవులపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో అబార్షన్ కేసులు ఎక్కువగా ఉన్నాయని గమనించిన జిల్లా కలెక్టర్ ఒక అబర్షన్ పేసెంటు కే .మనిషాతో ఫోన్లో మాట్లాడి రెండుసార్లు




దరఖాస్తులు పరిశీలన పూర్తి చేశామని తహసీల్దార్ ప్రమీల జిల్లా కలెక్టర్ కు వివరించారు. గ్రామాలలో దరఖాస్తుదారులు అందుబాటులో ఉండకపోవడం వల్ల ఆలస్యం అవుతుందని తెలుసుకొని తక్షణమే వారు అందుబాటులో ఉండే విధంగా టామ్ టామ్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలో చౌకధర దుకాణాల ఖాళీలు ఉన్నాయని తెలుసుకొని వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీలో వంటగదిని, స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి వంట సరుకులు, కిచెన్, అన్ని శుభ్రంగా ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా వంటామనిషి పోస్ట్ ఖాళీగా ఉందని తెలుసుకుని తాత్కాలికంగా భర్తీ చేస్తామని ఎస్ఓ విజయలక్ష్మికి తెలిపారు. 8, 10 వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. హిందీ, గణితం, సైన్స్ సబ్జెక్టులపై వారికి ప్రశ్నలు వేసి జాబులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక పాపులర్ గురించి, చదువు ప్రాముఖ్యత గురించి చెప్పారు. బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం, పెద్దదేవులపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని అబార్షన్ చేయించుకునేందుకు ఉన్న కారణాలను అడిగి తెలుసుకున్నారు. మరోసారి అబార్షన్ చేయించుకోవద్దని అవసరమైతే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవాలని సూచించారు. పి హెచ్ సి పరిధిలో యాంటివీనం, ఏఆర్ వి ,విటమిన్ కె వ్యాక్సిన్ లను అందుబాటులో ఉంచుకోవాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి డాక్టర్లను అభినందించారు.జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీవో విజయ్ కుమారి, కేజీబీవీ ఎస్ఓ విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.



## కులగణన విజయోత్సవ వేడుకలలో జగదీశ్వర్ గౌడ్ యలమంచి ఉదయ్ కిరణ్, టీమ్ సభ్యులు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

బీసీ రిజర్వేషనల్లో దేశానికి తెలంగాణ ఆదర్శం,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు/ఎస్సీకి వర్గికరణ కార్యక్రమం లు చారిత్రాత్మకమని,సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని అభివర్ణిస్తూ.. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలోని కాంగ్రెస్ సర్కారు కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచిందని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్, చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, వివిధ కాలనీల కు చెందిన నాయకులు,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

### -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### -టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి ఇఫ్తార్ దావత్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు.ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురంలో గల టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హాజరైన ఈ ఇఫ్తార్ దావత్ లో నియోజకవర్గంలోని సుమారు 1500 మందికి పైగా ముస్లిం సోదరులు మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు భూక్యా సురేష్ నాయక్ ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు






## విద్యార్థులకు శుభాకంక్షలు

### కె. నరసింహ, ఎస్పీ

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ కె నరసింహ బుధవారం తెలిపారు. 11912 విద్యార్థు లకు 67 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఈనేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు కంగారుగా వెళ్ళవద్దు, సమయానికి బయలుదేరాలి, రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం జరుగుతుందని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్ అన్నారు.రాష్ట్ర శాసనసభలో ఎస్సీ ల వర్గీకరణను ఆమోదించటం పట్ల బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర పౌరసరఫరాల,ఇరిగేషన్ శాఖ మంత్రి,ఎస్సీల వర్గీకరణ ఏక సభ్య కమిషన్ చైర్మన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంను గుర్తించి మాదిగల చిరకాల వాంఛ అయిన ఎస్సీల వర్గీకరణ ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వమే కల్పించిందని, ఇప్పుడు బీసీలకు 42 శాతం విద్యా,ఉద్యోగాలలో అవకాశాలు కల్పించేందుకు శాసనసభలో బిల్లు ఆమోదించటం,ఎస్సీల వర్గీకరణ బిల్లు ఆమోదించటం,2026 సంవత్సరంలో జనాభా లెక్కల మేరకు ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచుతామని తెలియజేయడంతో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల పక్షపాతిగా రుజువు చేసుకుందన్నారు. ఎస్సీల వర్గీకరణ,బీసీల రిజర్వేషన్ శాతం పెంపుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రాష్ట్ర మంత్రి మండలి సభ్యులకు ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనార్టీలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కరివిరాల మాజీ సర్పంచ్ పాతకోట్ల నాగేశ్వరరావు, శ్రీరంగాపురం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోపాలదాసు గోవిందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంభంపాటి శ్రీనివాస్, మాతంగి మాధవరావు, నూకపంగు వెంకటేశ్వర్లు, లంజపల్లి సైదులు,చేకూరి కృష్ణ,విమలపంగు సుదర్శన్,బొడ్డుపల్లి పిచ్చయ్య, పల్లపు శ్రీనివాస్ పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

పట్టణంలోని అంబేద్కర్? చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుకు శివ మాదిగ ఆధ్వర్యంలో సీఎం రేవంత్?రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ నివేదికను అసెంబ్లీలో ఆమోదానికి స?మ్మతం తెలిపినందుకు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గురుకు నర్సింహా, గాదె నర్సింహా, గొర్ల రవి, సండ్ల శేఖర్, మేడి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏమైనా సందేహాలుంటే రాజకీయ పార్టీ ప్రతినిధులు పిర్యాదు చేయాలి

**మరణించిన వారి ఓట్లు విచారించి తొలగించాలి.**

**జిల్లా కలెక్టర్**

**తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

ఫారం-6,7,8 లపై ఏమైనా సందేహాలుంటే రాజకీయ పార్టీ ప్రతినిధులు పిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ,అన్నారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ బూత్ స్థాయి లో అన్ని పార్టీల ఏజెంట్ ల జాబితాను త్వరగా అందజేయాలనీసూచించారు.జిల్లాలో 29 నవంబర్ 2024 నుండి నేటి వరకు కొత్త ఓటు కొరకు ఫారం-6 లు 4707 స్వీకరించగా 2927 అంగీకారం తెలపగా 958 తిరస్కరణ కి గురైనవి మిగిలిన 822 పెండింగ్ లో కలవని,ఓటు తొలిగించుటకు ఫారం-7 లు 2397 వచ్చాయని వాటిలో 1547 ఆమోదించగా, 275 తిరస్కరించామని మిగిలిన 575 పెండింగ్ లో ఉన్నాయని, మార్పులు చేర్పులు కొరకు ఫారం-8 లు 8439 వచ్చాయని వాటిలో 5689 ఆమోదం తెలపగా, 1233 తిరస్కరణ చేశామని మిగిలిన 1517 వివిధ దశలలో పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు ఫారం-6,7,8 లపై ఏమైనా సందేహాలు ఉంటే పిర్యాదు చేయవచ్చు అని తదుపరి బూత్ లెవెల్ లో విచారణ చేపిస్తామని తెలిపారు. మరణించిన వారి ఓట్లు తొలిగించ్చేటప్పుడు గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలించాలని లేదా మరణ ధ్రువీకరణ పత్రం లేదా కుటుంబ సభ్యుల అంగీకారం తీసుకొని ఫారం -7 ద్వారా తొలగించాలని సిబ్బందికి సూచించారు.ఎపిక్ కార్డులు జాగ్రత్తగా పరిశీలించి పోస్టల్ శాఖ ద్వారా లబ్ధిదారులకి పోస్ట్ చేయాలని,గ్రామ పంచాయతీ లలో, మున్సిపాల్టీ లలో ఒకే వ్యక్తికి డబుల్ ఓటు రాకుండా మరల ఒక్కసారి ఓటర్ జాబితా పరిశీలించాలని సూచించారు.

# జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి విజయలక్ష్మి పాండు





**కోదాడ అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఓరుగంటి విజయలక్ష్మి పాండును నియమించినట్లు జిల్లా మహిళా సంఘ అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్ తెలిపారు బుధవారం పట్టణంలోని కె ఎస్ అపార్ట్మెంట్లో ఏర్పాటుచేసిన సమావేశంలో విజయలక్ష్మి నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో ముందుండేందుకు కృషి చేయాలన్నారు సేవారంగం, రాజకీయ రంగాలలో సైతం మహిళలు ముందుండాలని సూచించారు. తెలుగు విశ్వవిద్యాలయం పేరుకు పొట్టి శ్రీరాములు పేరును తిరిగి ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆంధ్రకు సంబంధించిన నాయకుల విగ్రహాలు, పేర్లతో ఉన్న వాటిని తొలగించకుండా తెలుగు విశ్వవిద్యాలయానికి గల పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం ఆర్యవైశ్య జాతిని అవమానించడమేనన్నారు. తక్షణమే ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునసమీక్షించుకొని పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులను పట్టణానికి చెందిన పలువురు శాలువాలతో బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అన్నివేళలా కృషి చేస్తానని అందరికీ అందుబాటులో ఉండి నా వంతు కృషి చేస్తానని నా ఎన్నిక పట్ల సహకరించిన పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగు బండి రమాదేవి, దోగుపర్తి హైమావతి, అత్తులూరి శ్రీదేవి, అర్వపల్లి పద్మావతి ,ఆధారపు పద్మావతి, కామిశెట్టి శోభారాణి, భార్గవి, రాజేశ్వరి, రమా, విజయలక్ష్మి ,స్వాతి ,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల కనీస వేతనాలు ఊసెత్తని బట్టి బడ్జెట్.

**నెమ్మాది వేంకటేశ్వర్లు**

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి**



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణా ఆర్థిక మంత్రీ బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన 2025 - 26 పూర్తీ వార్షిక బడ్జెట్ అప్పు చేసి పప్పు కూడు లాగ ఉందని ఈ బడ్జెట్ లో గ్రామ పంచాయితి, మున్సిపల్, ఆశ, అంగని వాడి వర్కర్ల జీత బత్యాల ఊసెత్తనితీరుస్పష్టంగాకనిపిస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని విమర్శించారు బుధవారం నాడు రాష్ట్ర బడ్జెట్ పై విలేకర్ల సమావేశంలో నెమ్మాది మాట్లాడుతూ 2025- 26 రాష్ట్ర బడ్జెట్,మూడులక్షల కోట్లకుపైగాఎంతోకేటాయింపులు చేసినా బడ్జెట్ లో ఎన్నికల హామీలకు పెద్ద పీట వేసినట్లుగా కనిపించిన కేటాయింపులు సరే కానీ ఖర్చు ఎలా చేస్తారో చెప్పలేదని యిది పూర్తిగా బట్టిగారి భ్రమల బడ్జెట్ తప్ప మరోకటి కాదనీ నెమ్మాది విమర్శించారు.

# చిరుత పులి..సంచారం..


**ప్రజలో భయం..భయం**

**పరిశీలించిన ఫారెస్ట్ రేంజ్**

**అధికారి సందీప్ కుమార్.**

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలంలోని తిమ్మక్కపల్లికి చెందిన గల్వన్‌చెరువు వద్ద పులి సంచరిస్తూ రైతులకు కనిపించింది. ఓ వ్యక్తి పులి సంచారంకు సంబంధించిన వీడియో తీసి పలు గ్రూపులలో పోస్ట్ చేశాడు. దీంతో తిమ్మక్కపల్లి ప్రజలు తీవ్ర ఆందోళనల చెందుతున్నారు. ఈ విషయమై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హైమద్ హుస్సేన్‌ను అడగగా తనకు సమాచారం వచ్చిందని అక్కడికి వెళ్లి పరిశీలించామని పేర్కొన్నారు. పొలాల వద్దకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఇప్పటికే రెండు గ్రామలకు చెందిన ప్రజలను అధికారులు అప్రమాత్తం చేశారు.దీంతొ వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లాలంటే రైతులు జంకుతున్నారు.కాగా బుధవారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్ తో పాటు అటవి శాఖ సిబ్బంది తిమ్మక్కపల్లిలోని గల్వని చెరువులో పులి అడుగుల ఆనవాళ్లను గుర్తించామని సిసి కెమెరాలు ఏర్పాటు చేసి పులి ఆచూకీ కోసం కనుగొంటామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. రాత్రి వేళల్లో వ్యవసాయ పూజ వద్ద పశువులను ఉంచరాదని. ప్రజలు కూడా బోర్లు వద్దకు వెళ్లకూడదని సూచించారు. సాధ్యమైనంత త్వరలో పులి జాడను తెలుసుకుంటామని ఆయన పేర్కొన్నారు.



# జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థిని

**అభినందించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు**

**గంగుల వెంకట్ రాజిరెడ్డి**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలు హైదరాబాద్ లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు నిర్వహించారు . ఈ పోటీలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని శ్రీ లక్ష్మి చందన ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.శ్రీ లక్ష్మి చందన తల్లిదండ్రులు వెలుగు చంద్ర శేఖర్ లింగమని గ్రామం ఎలికట్టే ఈ పోటీలో ఎంపికైన విద్యార్థులు మార్చి 28, 29, 30 న ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో బిలాయి జిల్లా లో జరగబోయే జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నారు . ఎంపికైన విద్యార్థినిని కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి , రామిని రమేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్ లు కాంగ్రెస్ నాయకులు అభినందించారు



# రేషన్ డీలర్లు అవకతవకలకి పాల్పడితే కఠిన చర్యలు.


**జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

సామాన్యులకి నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సివిల్ సప్లై అధికారులతో, హుజూర్నగర్ డివిజన్ లోని 7 మండలాల రేషన్ డీలర్ల అధ్యక్ష, కార్యదర్శులతో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు డీలర్ల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకి ఒక్కసారి రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహిస్తామని అప్పుడు వారి సమస్యలను తమకు ప్రత్యక్షంగా తెలియపరిస్తే ఒక్కొక్కసమస్యపరిష్కరిస్తామని తెలిపారు.రేషన్ డీలర్లు రాజకీయ పార్టీలసమావేశాలకి హాజరు కాకూడదని తెలిపారు. రేషన్ డీలర్లు విధి నిర్వహణలో అవకతవకలకి పాల్పడితే డీలర్ షిప్ రద్దు చేయటం జరుగుతుందని, క్రిమినల్ కేసు లాంటికఠినచర్యలుతీసుకుంటామని ఆదేశించారు. ఈ సమావేశలో డి ఎస్ ఓ రాజేశ్వర్, డి యమ్ ప్రసాద్, ఏ సి ఎస్ ఓ శ్రీనివాస రెడ్డి, రేషన్ డీలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పట్టపగలు ప్రభుత్వ భూమి దర్జాగా కబ్జా..





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

హాఫీస్ పెట్ డివిజన్ పరిధిలోని మదినగూడ నడిబొడ్డున అమ్మవారి గుడి పక్కన గతంలో ఇది ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులు బోర్డు కూడా పెట్టినారు ఇట్టి ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేటు వ్యక్తులు భవనములు నిర్మించి అమ్మడానికి నిర్మాణం చేపట్టారు, గతంలో ఇట్టి భూమి ప్రభుత్వ భూమి అని ఎలా ఉంది ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులు చేతికి ఎలా వెళ్ళింది దీని వెనుక మత్లబ్ ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇట్టి విషయాన్ని రెవెన్యూ అధికారులు వెంటనే పరిశీలించి చర్య తీసుకుని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణం చేస్తున్న వారి పైన చర్యలు తీసుకోగలరని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తున్న మిద్దెల మల్లారెడ్డి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామని తెలియజేశారు.

# అగ్రవర్ణ పేద యువతకు రాజీవ్ యువ వికాస్ పథకం వర్తింప చేయాలి

## -రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి.

**దుబ్బాక ,అక్షిత ప్రతినిధి:**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అగ్రవర్ణ కులాల్లోని పేద యువతకు కూడా వర్తింపచేయాలని దౌల్తాబాద్ మండల కేంద్రంలో భాస్కర్ రెడ్డి బుధవారం డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం లో భాగంగా 5 లక్షల మంది యువతకు రూ .16 వేల కోట్లతో చేపడుతున్నా ఈ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అగ్రవర్ణ కులాల్లోని పేద యువతకు అవకాశం కల్పించకపోవడంతో తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారు. కులాలతో సంబంధం లేకుండా పేదరికమే లక్ష్యంగా ఏర్పాటు చేయాల్సిన యువ వికాస పథకాన్ని కులం పేరుతో అగ్రవర్ణ పేదలను పక్కకు పెట్టడం ఇది తీవ్ర నిరాశకు గురి చేస్తుందని



ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణ కులాల్లో పుట్టిన ప్రతి ఒక్కరు ధనవంతులు కారని అందులో ఉన్న పేద యువతకు, నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే అగ్రవర్ణ పేద కులాల్లోని నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహలకు గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. గత పది రోజుల క్రితమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన చంద్రశేఖర్ రెడ్డి అనే అగ్రవర్ణ పేద యువకుడు ఉద్యోగం కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో ఇద్దరు పిల్లలతో సహా భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే అని అన్నారు. ఈ సంఘటన ఒకటి చాలు అగ్రవర్ణ కులాల్లో కూడా పేద యువత, నిరుద్యోగులు ఉన్నారని తెలపడానికి నిదర్శనం అని అన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అగ్రవర్ణ పేదలను కూడా దృష్టిలో ఉంచుకొని ఆ నిరుద్యోగ యువతకు కూడా రాజీవ్ యువ వికాస్ పథకంలో వారిని కూడా భాగస్వామ్యులు చేస్తూ ఆ పథకాన్ని వర్తింపచేయాలని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే అగ్రవర్ణ కులాల్లోని నిరుద్యోగ యువతను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

## పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య

## జిల్లా విద్యాశాఖాధికారి కే. సత్యనారాయణ

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మహనీయుల జీవిత చరిత్రలను చదవడం ద్వారా వారి వారు సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య, జిల్లా విద్యాశాఖాధికారి కే. సత్యనారాయణ తెలిపారు. బుధవారం మండలంలోని వెల్లంకి ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ విలువైన సమయాన్ని చదువు కోసం ఉపయోగించాలని. మంచి ఫలితాలను సాధించడం ద్వారా ఉన్నత స్థితికి చేరుకోవాలని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి దాతలు గ్రామస్తుల అందించిన సహకారం ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని తెలిపారు .ఈ సందర్భంగా విద్యార్థులకు హాల్ టికెట్లను పరీక్షా పేర్లను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూరు శాతం హాజరు కలిగిన విద్యార్థులను సన్మానించారు ఈ




సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు మాక్ అసెంబ్లీ అందరిని అలరించాయి. ప్రధానోపాధ్యాయుడు టి .సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వేడుకల్లో మండల విద్యాధికారి జ్యోతి మాజీ సర్పంచి కూరెల్ల నరసింహ చారి ఏఏపీసీ చైర్మన్ ఉదయరాని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మందకృష్ణ మాదిగకి మాదిగ జాతి రుణపడి ఉంటుంది

## నల్ల చంద్ర స్వామి మాదిగ

## ఎస్సీ వర్గీకరణ కు అసెంబ్లీ లో ఆమోదం పొందడం మాదిగల పోరాట విజయం

## మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**ఆలేరు అక్షిత ప్రతినిధి**

స్థానిక యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలో భువనగిరి మోత్కూర్ ప్రదాన రహదారి వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో మహా జననేత వర్గీకరణ సాధకుడు 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట యోధుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం, స్వీట్లు పంపిణి చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ... ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి వర్గీకరణ సాధించాడు అని మంగళవారం నాడు తెలంగాణ అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ బిల్లును ఆమోదింప చేయడం గర్వించదగ్గదని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ సాధకుడు మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితంగానే మాదిగ జాతికి ఫలాలు అందాయని ఫలాలు అందుతున్నాయని అంత గొప్ప మహోన్నతమైన నాయకుడు మందకృష్ణ మాదిగ అని ఆయనకు మాదిగ జాతి పక్షాన పాదాభివందనాలు తెలియజేస్తూ జాతీ యావత్ మందకృష్ణ మాదిగ అన్నకు రుణపడి ఉందని కొనియాడారు. ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన మాదిగ అమరులకు జాతీ రుణపడి ఉంటుందని అన్నారు. అదేవిధంగా గత 30 ఏళ్లుగా మా జాతి ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు వ్యాపారవేత్తలకు,రాజకీయ నాయకులకు, మానవతావాదులకు, మీడియా పెద్దలకు, సామాజిక వాధులకు మాదిగ దండోరా పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులుజిమండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ,మండల కన్వీనర్ పందుల భిక్షపతి మాదిగ, మండల నాయకులు గురుకు యాదగిరి మాదిగ,గంధమల్ల శివశంకర్ మాదిగ, గజ్జెల్లి పవన్ మాదిగ, గంధమల్ల గణేష్ మాదిగ, దుర్గ ప్రసాద్ మాదిగ,బీసి నాయకులు ఆర్ నారాయణ నాయిబ్రాహ్మణ, మైనార్టీ నాయకులు మజీద్ మరియు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంగారం చెరువులో ఐదు ఎకరాల భూమి కబ్జా ..

## ఎమ్మెల్యే పిఏసిఎస్ చైర్మన్ గాంధీ బహిరంగ ఆరోపణ ..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చందానగర్ విలేజ్ పరిధిలోని గంగారం పెద్ద చెరువును ఐదు ఎకరాల భూమిని పూర్తిగా మట్టితో నింపేశారని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పిఎసిఎస్ చైర్మన్ ఆరెకపూడి గాంధీ బహిరంగంగా ఆరోపించారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని 4 చెరువుల సుందరీకరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గంగారం పెద్ద చెరువును 5 ఎకరాల మేరకు మట్టితో నింపి కబ్జాకు ప్రయత్నం చేస్తున్నారని, హైడ్రా సెక్యూరిటీ సిబ్బంది ఉండగా ఇలా మట్టి పోస్తున్నారని తెలిపారు. సిబ్బంది దగ్గరుండి మరి కబ్జాకు పాల్పడుతున్నారని ఆరోపణ చేశారు. నాది ఆరోపణనే కాదు.. ఇది నిజం. మీ ఆఫీసర్లకు చెప్పండి అంటూ అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి నేరుగా మైకు ద్వారా తెలిపారు. హైడ్రా, ఇరిగేషన్, రెవిన్యూ, జిహెచ్ఎంసి తదితర శాఖల అధికారులు చెరువులు కబ్జా అయితుంటే కనీసం పట్టించుకోలేదని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాబినెట్ ర్యాంకు ఉన్న చైర్మన్ ఉన్న ఆయన ఇలాంటి ఆరోపణ చేయడంపై హైడ్రా, ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది స్పందిస్తారా.. కబ్జాదారులపై చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాలి. శేరిలింగపల్లి పరిధి లోనీ ప్రభుత్వ భూములు కాపాడడం లో అధికారులు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్న తీరు కంచే చేను మేసే చందంగా తయారైంది అని పలువురు ప్రజా సంఘాల నాయకులు సైతం బాహాటంగా చెపుతున్నారు.




# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు అందజేత



**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**

రాయపోల్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంసాగర్ లో పదవ తరగతి విద్యార్థులకు రాంసాగర్ గ్రామానికి చెందిన యువకులు కాస కిష్టయ్య, దండు జగన్ గారు పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్ పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కోసం ఎగ్జామ్ ప్యాడ్ పంపి చేసినందుకు వారికి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు, అదేవిధంగా పాఠశాల ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు గోవర్ధన్ గారు, పాఠశాల బృందం యువకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెం మండలంలో విద్యా వనరుల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

## -పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల విద్యాశాఖకు విద్యావనరుల కేంద్రం లేకపోవటం వలన ఉపాధ్యాయులు సర్వీస్ శిక్షణ కార్యక్రమాలు విషయాల్లో ఇబ్బందులు పడుతున్నందున రఘునాథపాలెం మండల కేంద్రంలో గతంలో నిర్మించిన విద్యా వనరుల కేంద్రంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలోని ఐకెపి వారు విధులు నిర్వహిస్తున్నందున దానిని తక్షణం ఖాళీ చేసి మండల విద్యా వనరుల కేంద్రాన్ని తిరిగి విద్యాశాఖకు అప్పగించాలని పిఆర్టియు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిఆర్డిఎ పిడి సన్యాసయ్య కి వినతి పత్రం అందజేయనైనది. ఈ కార్యక్రమంలో పీఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు రఘునాథపాలెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుర్రం కేశవరావు తూమాటి సైదుబాబు ఖమ్మం అర్బన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుడి శ్రీనివాసరావు రవి కిరణ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రత్నకుమార్ కెవి రమణ రెబ్బ శ్రీనివాసరావు బాధ్యులు వెంకన్న రమణ ఆంజనేయులు సత్యం జబ్బార్ సురేష్ ఎం సురేష్ లింగం సతీష్ హెచ్ నారాయణరావు బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి పరీక్షల సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే విద్యార్థులకు కొమిరిశెట్టి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో లో ఎగ్జామ్ పాడ్, పెన్, పెన్సిల్, జియోమెట్రీ బాక్స్, స్కేల్ లను గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అందజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, దాతలకు మంచిపేరు తెచ్చుకోవాలని, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రాజశేఖర్ రెడ్డి, ఏ. ఎస్ ఐ ఎండీ రహీం, గాలి నరహరి,



రాం భూపాల్ రెడ్డి, సయ్యద్ అహ్మద్, జ్యోత్స్న, వీణమ్మ, వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

## బీసీ నాయకులు లోడి రాజు గౌడ్

**ఆలేరు అక్షిత ప్రతినిధి మార్చి 19 :**



ఆత్మకూర్ (ఎం):మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన బీసీ నాయకులు లోడి రాజు గౌడ్ మాట్లాడుతూ... బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ మరియు ఎస్సీ వర్గీకరణ 15 శాతం రిజర్వేషన్ ని చట్టబద్ధత చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకున్నందుకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డికి బీసీల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో సర్పంచ్ మరియు ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ని అమలు చేయాలని కోరుతున్నానని అన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రజలకు వివరిస్తున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ జలగం నగర్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు నాలుగు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తుందని భూక్యా సురేష్ నాయక్ ప్రజలకు వివరించారు.ఈ పథకం ద్వారా కనీసం 60 నుండి 80 శాతం వరకు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు.ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ పథకం ద్వారా 75 రకాల ఉపాధి అంశాలకు సదుపాయం కల్పిస్తుందన్నారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ ప్రభుత్వం పేదల పక్షాన పనిచేస్తుందని తెలియ పరిచారు.ఈ పథకానికి ఆధార్ కార్డు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పాన్ కార్డు పాస్ ఫోటో లబ్ధి ధారుడి ఫోన్ నెంబర్ ఉండాలని ఒక రేషన్ కార్డు కుటుంబ సభ్యుల లో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ది:-17/3/2025 నుండి ధరకాస్తు చేసుకొనుటకు వెసులుబాటు కల్పించిందని అన్నారు.ఈ పథకం ధరఖాస్తూ చేసుకొనుటకు ఏప్రిల్



5 వరకు ఉందన్నారు.జలగం నగర్ లోని పలు సమస్యలు ప్రజలు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి తేగా సానుకూలంగా స్పందించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని ప్రజలకు మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య ఖాజా మియా నాగయ్య కళ్లెం శేష్ రెడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీ , ఎన్,ఎస్,ఎస్ అమలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఓ ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.




# ఉగాది పురస్కారానికి ఎంపికైన ఖమ్మం కవి బుక్కా సత్యనారాయణ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 23 న నిర్వహించనున్న విశ్వావసు ఉగాది పురస్కారాలు 2025 కు ఖమ్మం నగరానికి చెందిన కవి రచయిత సామాజిక సేవకులు బుక్కా సత్యనారాయణ ఎంపికయ్యారు.ఆయనకు సమాచారం అందింది. హైదరాబాద్ లోని ఈ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలలో కృషి చేసిన వారిని గుర్తించి వారిని హైదరాబాద్ కి ఆహ్వానించి ప్రతి ఏటా ఉగాది పురస్కారాలు అందిస్తున్నట్లు నిర్వాహకులు సమాచారంలో తెలిపారు.ఈ క్రమంలో ఈ ఏడాదికి గాను ఖమ్మం నగరానికి చెందిన బుక్కా సత్యనారాయణ ను ఎంపిక చేసినట్లు తెలిపారు.ఆయనకు విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది పురస్కారం 23 న ఆదివారం సాయంత్రం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగే వేడుకలో అందజేయన్నట్లు తెలిపారు.

# అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా చింత వెంకన్న

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**



తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల అంబేద్కర్ పూలే మహాజన సంఘం ఫౌండర్ ,వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మంతూరి ఆంజనేయులు మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్ లు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా చింత వెంకన్న ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా నన్ను నియమించినందుకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, రెండు రాష్ట్రాల ఫౌండర్, వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, మంతూరి ఆంజనేయులు, తెలంగాణ రాష్ట్ర, అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్ లకి కృతజ్ఞతలు తెలుపారు .మహనీయుల ఆలోచన విధానంతో మహబూబాబాద్ జిల్లాలోని, ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ,ల అందరిని కలుపుకొని అడుగులేస్తానాని అని అన్నారు.

# పది విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణి

**శాలిగౌరారం, మార్చి 19 అక్షిత న్యూస్ :**

శాలిగౌరారం మండలంలోని ఊట్కూరు, మాదారం, చిత్తలూరు, ఇటుకులపహాడ్, భైరవునిబండ జడ్పి హైస్కూళ్లలో చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు, స్కేళ్లు ఫౌండేషన్ ఛైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ పంపిణి చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని అయన అన్నారు.. కార్యక్రమంలో ఊట్కూరు, మాదారం, చిత్తలూరు, ఇటుకులపహాడ్, ఎనగందుల వెంకన్న, మహబుబ్ రెడ్డి,ఆర్. జ్యోతి, రామాచారీ, నాంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు నల్లా చక్రపాణి, గంగాధర్,షౌకత్ అలీ ఏడుకొండలు, విద్యా కమిటి ఛైర్మెన్ కళ్యాణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జానంపేట పీహెచ్ సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్, మార్చి 19 అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నందున, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ విజయేందిర ఆదేశించారు. బుధవారం ఆమె మూసాపేట మండలం జానం పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. ఓ.పి.విభాగంలో ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషెంట్ ల వివరాలు తెలుసుకున్నారు. ఓ.పి.లో ఎటువంటి రకాల కేసులు వస్తున్నాయి తెలుసుకున్నారు.వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వడ దెబ్బకు తగిన చికిత్స అందించాలని, వేసవిలో జాగ్రత్తలపై రోగులకు అవగాహన కలిగించాలని సూచించారు.ఇన్ పేషంట్ వార్డ్, ల్యాబ్, ఔషధాలను నిలువ ఉంచిన డ్రగ్ స్టోర్, ప్రసూతి తదితర విభాగాలను పరిశీలించారు. వైద్య సేవల కోసం పీ హెచ్ సి కి వచ్చిన రోగులను పలుకరించి, వారికి అందుతున్న వైద్య సేవల తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, కాలం చెల్లిన ఔషధాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వాటి స్థానంలో కొత్త స్టాక్ ను వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో డెలివరీల గురించి తెలుసుకున్నారు.మార్చి నెలలో ఇప్పటి వరకు 10 డెలివరీలు చేసినట్లు తెలిపారు.హై రిస్క్ కేసులు ఉన్నాయా తెలుసుకున్నారు. ప్రతి నెల గర్భిణీల జాబితా ప్రకారం వారికి చెకప్ లు వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్ షబానా తదితరులు ఉన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం

ఆలేరు అక్షిత ప్రతినిధి మార్చి 19:
ఆత్మకూర్ ఎం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తాగునీరు మరియు ఎల్ఆర్ఎస్ ,టాక్స్ కలెక్షన్, గ్రామాలలో ఉపాధి హామీ పనుల పైన సమీక్షా నిర్వహించారు ఈ సమావేశానికి ఎంపిడిఓ జె.రాములు నాయక్ మరియు ఎంపిఓ పద్మావతి, సూపర్డెంట్ ఎ.లోకేశ్వర్ రెడ్డి, ఎపిఓ రమేష్, పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గోన్నారు.

# కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ

**శాలిగౌరారం, మార్చి 19 అక్షిత న్యూస్ :**

ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్,ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది.అలాగే మాదిగ అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోడ సునీల్ మాదిగ మాట్లాడుతూ " మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు. డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు. న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు. మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని ,అమరులకు జోహార్లు తెలిపారు.ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు , సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండల ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్, బట్ట శ్రీను, బట్ట చిన్న సైదులు, మొలుగూరి సోమయ్య, వేముల శ్రీకాంత్, బాకీ వెంకన్న, మాచర్ల ప్రతాప్, వేముల వెంకన్న, పెండ్యాల వెంకన్న,మొలుగూరి యాదగిరి, తోటకూరి సతీష్,బట్ట రఘు, బట్ట తిరుమలేష్,బట్ట లక్ష్మణ్,బట్ట గణేష్,మాగి రవి, దుప్పెల్లి వరుణ్, మోహన్ సైదులు, బిక్షం, తాటిపాముల జానయ్య, బట్ట నర్సింహ్మా, బోడ బన్ని మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇతరులకు కంటి చూపు

## నేత్రదానం అభినందనీయం

## డైమండ్ శ్రీనివాస్

**మిర్యాలగూడ మార్చి 19 అక్షిత ప్రతినిధి :**

తమ కుటుంబ సభ్యుడు మరణించిన బాధలోనూ నేత్రదానం చేసి ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘటన మిర్యాలగూడ, నల్లగొండలలో జరిగింది.మిర్యాలగూడ పట్టణం రవీంద్రనగర్ కు చెందిన మూడవత్ నాగు(34) బుధవారం తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో ప్రాణాలను కోల్పోయారు. మరణాంతరం వారి కుటుంబ సభ్యులను డైమండ్ నేత్రనిధి ఐ బ్యాంకు టెక్నీషియన్ బచ్చలకూర రమేష్ కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రాలను సేకరించారు. ఐ డైమండ్ నేత్రనిధి ఛైర్మన్ లయన్ మాశెట్టి శ్రీనివాస్ స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి నేత్రదానం గురించి వారికి నచ్చ జెప్పారు. ఇద్దరు అంధులకు చూపునిచ్చే అవకాశం ఉంటుందని చైతన్య పరచడంతో నెత్రాలను తీసి వెంటనే డాక్టర్ అగర్వాల్ ఐ బ్యాంకు హైదరాబాద్ కు పంపించారు. ఈ నెల 18న నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన దుదిమెట్ల లక్ష్మయ్య (65) నేత్రాలను కూడ డైమండ్ ఐ బ్యాంక్ వారు తీశారు. నేత్రదానం మహాదానమని ముందుకు వచ్చినందుకు కుటుంబ సభ్యులకు డైమండ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబ సభ్యులు మరణించిన బాధలోనూ ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపాలనే సదుద్దేశ్యంతో నేత్రడానానికి ముందుకు రావడం అభినందనీయమని ఆయన అన్నారు.

# రాష్ట్ర విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన రేవంత్ సర్కార్

## -టీజేఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, టిపిటిఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి పన్నాల గోపాల్ రెడ్డి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాష్ట్ర ప్రజలని ప్రైవేట్ విద్య వైపు నెడుతున్న విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని మొత్తం బడ్జెట్ 3,04, 965 కోట్లు అందులో విద్యా శాఖకు కేటాయించింది 23,108 కోట్లు(7.57%) మాత్రమేనని టీజేఎస్ నల్గొండ అధ్యక్షులు టిపిటిఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి పన్నాల గోపాల్ రెడ్డి ఆరోపించారు.గత బడ్జెట్ లో విద్యారంగానికి 21,292 కోట్లు(7.3%) కేటాయించగా ఈ బడ్జెట్లో గత బడ్జెట్ కంటే 1,816 కోట్లు మాత్రమే అధికం. విద్యారంగానికి బడ్జెట్లో కేటాయింపులు అంతంత మాత్రమే అన్నారు.ఇది అత్యంత విచారకరం. రాష్ట్ర విద్యారంగాన్ని రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు.

